ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -105
ఆదివారం 2ఆగస్టు 2026

# అభివృద్ధికి కొత్త రన్‌వే..



## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



- ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం: ప్రధాని మోదీ
- రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు
- గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని
- చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ




**భోగాపురం ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):** పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు.

మిగతా 2లో.




## ఉత్తరాంధ్రకు మణిహారం..

**ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్ర ప్రారంభమైందన్న సీఎం చంద్రబాబు**



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.

మిగతా 2లో.

## మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా

**: డిప్యూటీ సీఎం పవన్**

- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ కీలకమన్న పవన్
- దేశాన్ని మోదీ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంస



ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

మిగతా 2లో.

## 'అర్థమైందా రాజా!'..

- ఎర్ర బస్సు రాదన్న చోట విమానాశ్రయం నిర్మించామన్న లోకేశ్
- ఉత్తరాంధ్ర ప్రజలను అవమానించిన వారికి గట్టి జవాబు అని వ్యాఖ్య
- ప్రధాని మోదీ సహకారంతోనే ఏపీలో అభివృద్ధి పనులు అన్న మంత్రి
- కొత్త విమానాశ్రయం ఏపీకి పవర్ ఇంజిన్‌గా మారుతుందన్న ధీమా



ఎర్ర బస్సు కూడా రాని చోటుకు ఎయిర్‌బస్ అవసరమా? అని ఎగతాళి చేసిన చోటే ఇప్పుడు విమానాశ్రయం వచ్చిందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. గతంలో కొందరు ఉత్తరాంధ్రను తక్కువగా చూసి, ఇక్కడి ప్రజలను అవమానించారని ఆయన విమర్శించారు

మిగతా 2లో.

## చట్టాన్ని గౌరవించడం ప్రాథమిక విధి

- స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు
- సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య
- దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక్ జాతీయ పురస్కారం అందచేత



మిగతా 2లో.

**ముంబైఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):** ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలంటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత

## హైడ్రా పనులతో మారిన రూపు..

- నల్ల చెరువు పునరుజ్జీవంలో హైడ్రా అహర్నిశలు కృషి
- అత్యుత్తమ పనితీరును ప్రదర్శిస్తోన్న రాష్ట్రం..సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్





**హైదరాబాద్ ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):** ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి హైడ్రా అహర్నిశలు శ్రమించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులకు, సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు శనివారం ట్వీట్ చేశారు. చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న హైదరాబాద్‌ను చూడటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. క్యూర్ పరిధిని క్యూర్ చేసుకుంటూాడ మన చెరువులకు జీవం పోస్తూడ జీవంతో నిండిన భవిష్యత్తును భావి తరాలకు

మిగతా 2లో.

## ఆర్థిక వ్యవస్థ జోరు..

- 14 నెలల రికార్డు స్థాయికి జీఎస్‌టీ వసూళ్లు
- జులైలో జీఎస్‌టీ వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లు
- వార్షిక ప్రాతిపదికన 15.4 శాతం వృద్ధి
- 14 నెలల్లో అత్యధిక వృద్ధి నమోదు
- దిగుమతుల జీఎస్‌టీ ఆదాయం 28.8 శాతం పెరుగుదల
- నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.81 లక్షల కోట్లు
- తొలి నాలుగు నెలల వసూళ్లు రూ.8.43 లక్షల కోట్లు

2లో.




## భారత మహిళా బాక్సర్ల పంచ్ పవర్...

- ఒకే రోజు 5 పసిడి పతకాలు
- కామన్వెల్త్ గేమ్స్ బాక్సింగ్‌లో భారత్‌కు స్వర్ణాల పంట
- మహిళల బాక్సింగ్‌లో ఒకేరోజు ఐదు బంగారు పతకాలు
- సాక్షి, జాస్మిన్, ప్రీతి, ప్రియ, అరుంధతి స్వర్ణాలు కైవసం
- ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత బాక్సర్లు




**ఢిల్లీ ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):** కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత మహిళా బాక్సర్లు సంచలనం సృష్టించారు. యూకేలోని గ్లాస్గో వేదికగా శనివారం జరిగిన బాక్సింగ్ ఫైనల్స్‌లో ఏకంగా ఐదు స్వర్ణ పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. సాక్షి (51 కేజీలు), జాస్మిన్ (57 కేజీలు),

మిగతా 2లో.

# అభివృద్ధికి కొత్త రన్‌వే..



**మొదటిపేజీ తరువాయి**

ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు.

ప్రధాని మోదీ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా వేగంగా నడిపిస్తున్నారని పవన్ కొనియాడారు. ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎదుర్కొన్న విమర్శలను పవన్ గుర్తుచేసుకున్నారు. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రధానిని కొందరు విమర్శిస్తున్నప్పుడు తాను చాలా బాధపడ్డానని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, వెనక్కి లాగే ప్రయత్నాలు జరిగినా మోదీ ఎక్కడా భయపడలేదని ప్రశంసించారు. మోదీ లాంటి ప్రధాని దేశానికి లభించడం అందరి అదృష్టమని, తనను దూషించిన వారిని కూడా క్షమించే గొప్ప గుణం ఆయనదని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## 'అర్థమైందా రాజా!'..

.

"ఎర్ర బస్సు రాదన్నచోట ఎయిర్‌పోర్టు వచ్చింది, మన ప్రధాని మోదీ వచ్చారు. ఇదే మన ఉత్తరాంధ్ర దెబ్బ, అర్థమైందా రాజా!" అంటూ ప్రత్యర్థులను ఉద్దేశించి పదునైన వ్యాఖ్యలు చేశారు.

ఉత్తరాంధ్ర కలలకు ప్రధాని నరేంద్ర మోదీ రెక్కలు తొడిగారని లోకేశ్ కొనియాడారు. ప్రధాని సహకారంతోనే ఆంధ్రప్రదేశ్‌లో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన పూర్తి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. నమో అంటే.. హిమ్మత్ (ధైర్యం), విశ్వాస్ (నమ్మకం), సురక్షిత్ భారత్ (సురక్షిత భారతం) అని ఆయన వివరించారు.

సహజ వనరులు సమృద్ధిగా ఉన్న ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం కీలకం కానుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ ఎయిర్‌పోర్టు రాష్ట్రానికి ఒక పవర్ ఇంజిన్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. విమానాశ్రయాన్ని వేగంగా నిర్మించిన జీఎంఆర్ సంస్థను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు.

## ఉత్తరాంధ్రకు మణిహారం..

ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.



# భారత మహిళా బాక్సర్ల పంచ్ పవర్...

**మొదటిపేజీ తరువాయి**

ప్రీతి (54 కేజీలు), ప్రియ (60 కేజీలు), అరుంధతి చౌదరి (70 కేజీలు) తమ ఫైనల్ బౌట్లలో అద్భుతమైన ప్రదర్శనతో పసిడి పతకాలను ముద్దాడారు. ఈ విజయాలతో అంతర్జాతీయ బాక్సింగ్‌లో భారత్ తిరుగులేని శక్తిగా ఎదుగుతున్న విషయాన్ని మరోసారి చాటిచెప్పారు.

శనివారం జరిగిన ఫైనల్స్‌లో భారత బాక్సర్ల జోరు ముందు ప్రత్యర్థులు నిలవలేకపోయారు. 51 కేజీల విభాగంలో సాక్షి చౌదరి, ఇంగ్లండ్‌కు చెందిన రూబీ వైట్‌పై 5-0 ఏకగ్రీవ నిర్ణయంతో ఘనవిజయం సాధించింది. బౌట్ ఆద్యంతం పదునైన ఫుట్‌వర్క్‌తో, కచ్చితమైన పంచ్‌లతో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అదేవిధంగా, 57 కేజీల విభాగంలో జాస్మిన్.. నార్తర్న్ ఐర్లాండ్ బాక్సర్ మైఖేలా వాల్ష్‌పై 5-0తో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 54 కేజీల విభాగంలో ప్రీతి, కెనడా బాక్సర్ ఎస్.ఎస్. డెల్గాడోపై 5-0 తేడాతో గెలవడమే కాకుండా, బౌట్ మధ్యలో ప్రత్యర్థిని నాక్‌డౌన్ చేసి తన సత్తా చాటింది. ఇక 70 కేజీల విభాగంలో అరుంధతి చౌదరి కూడా ఇంగ్లండ్ బాక్సర్ చాంటెల్ రీడ్‌పై 5-0తో సునాయాసంగా గెలిచింది.వీరితో పాటు 60 కేజీల విభాగంలో ప్రియ ఘూంఘూస్, కెనడాకు చెందిన మేరీ-బతౌల్ అల్-అహ్మదియాతో హోరాహోరీగా తలపడింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ పోరులో 4-1 స్ప్లిట్ డిసిషన్‌తో ప్రియ విజేతగా నిలిచింది. తొలి రౌండ్‌లో కాస్త వెనుకబడినప్పటికీ, ఆ తర్వాత పుంజుకుని పదునైన పంచ్‌లతో న్యాయనిర్ణేతలను మెప్పించింది.ఈ అద్భుత విజయాలతో అంతర్జాతీయ వేదికలపై మహిళల బాక్సింగ్‌లో భారత్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఒకే ఈవెంట్‌లో ఐదుగురు మహిళా బాక్సర్లు స్వర్ణాలు గెలవడం భారత క్రీడా చరిత్రలోనే ఒక అరుదైన ఘనత. గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పతకాల సంఖ్యను పెంచడంలో బాక్సింగ్ బృందం కీలక పాత్ర పోషించింది. మొత్తం టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రతిభ, వ్యూహాత్మక నైపుణ్యం ప్రదర్శించిన భారత మహిళా బాక్సర్లు, దేశానికి గర్వకారణంగా నిలిచారు.

# హైడ్రా పనులతో మారిన రూపు..

**మొదటిపేజీ తరువాయి**

హైడ్రా అంకితం చేస్తోందని తెలిపారు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదనీ, భావి తరాల భవిష్యత్తును భద్రపరచడం కూడా అని పేర్కొన్నారు. ప్రతి చెరువును కాపాడుతూడ ప్రజల ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతామని ఆయన భరోసా ఇచ్చారు. కొత్త శిఖరాలను అధిరోహిస్తున్న తెలంగాణరాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ సరికొత్త విజయాలను సాధిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమ పని తీరును ప్రదర్శిస్తోందని ట్వీట్ ద్వారా తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో తలసరి ఆదాయం రూ. 4,18,931గా నమోదయ్యిందనీ, ఇది గతేడాది రూ. 3,80,031గా ఉందని గుర్తు చేశారు. ఒకే సంవత్సరంలో తాము 10.23 శాతం వృద్ధిని సాధించామనీ, ఇది రూ. 38,900 పెరుగుదల అని తెలిపారు. కఠోర శ్రమ, ఆర్థిక వృద్ధిపై దృష్టి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, అన్ని రంగాలలో సమతుల్య అభివృద్ధి, తాత్కాలిక విధానాల నుంచి విధాన ఆధారిత పాలనకు మారడం, శ్రద్ధతో కూడిన పని, నిరంతర సమీక్షలు, వివరాలపై శ్రద్ధ, భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు చేయడం ద్వారా ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంఢ గత దశాబ్దకాలపు వైఫల్య పాలనను, నిరాశావాద వాతావరణాన్ని తిప్పికొట్టి, ప్రతి పౌరునిలో ఆశావాదాన్ని, నమ్మకాన్ని నింపిందని వివరించారు. తమ విజయానికి మహిళలు, రైతులు, యువత అతిపెద్ద లబ్దిదారులని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్రం మరింత గొప్ప విజయాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చట్టాన్ని గౌరవించడం ప్రాథమిక విధి

**మొదటిపేజీ తరువాయి**

గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా లోకమాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక్ పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు. నీట్ యూజీ 2026 క్వశ్చన్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చలో పార్లమెంట్?కు పిలుపునిచ్చింది. అఅయితే, ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. యువత నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు దమనకాండ కొనసాగించారు. యువతపై లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ఉపయోగించారు. కొన్ని చోట్ల పోలీసుల బలప్రయోగంపై యువత తిరగబడ్డారు. దీంతో సీజేపీ తలపెట్టిన చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు కూడా విద్యార్థుల దాడిని తీవ్రంగా ఖండించాయి. యువత, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మరో కేంద్రమంత్రి ప్రహ్లోద్ జోషి తాత్కాలికంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారు.

------

# ఆర్థిక వ్యవస్థ జోరు..

**14 నెలల రికార్డు స్థాయికి జీఎస్‌టీ వసూళ్లు**

**ఢిల్లీ ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు జులైలో భారీగా పెరిగాయి. గత ఏడాదితో పోలిస్తే 15.4 శాతం వృద్ధితో రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి. గత 14 నెలల్లో నమోదైన అత్యధిక వార్షిక వృద్ధి ఇదేనని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

2026-27 ఆర్థిక సంవత్సరంలో నెలవారీ జీఎస్‌టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్కు దాటడం ఇది రెండోసారి. దేశీయ వినియోగం పెరగడం, వ్యాపార కార్యకలాపాలు పుంజుకోవడమే ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా ప్రభుత్వం పేర్కొంది. గత ఏడాది జులైలో రూ.1.83 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్‌టీ వసూళ్లు, ఈసారి రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి.

దేశీయ జీఎస్‌టీ ఆదాయం కూడా 10.1 శాతం పెరిగింది. గత ఏడాది జులైలో రూ.1.31 లక్షల కోట్లుగా ఉన్న ఈ వసూళ్లు, ఈసారి రూ.1.45 లక్షల కోట్లకు పెరిగాయి. దిగుమతులపై జీఎస్‌టీ వసూళ్లు మరింత వేగంగా పెరిగాయి. 28.8 శాతం వృద్ధితో రూ.66,511 కోట్లకు చేరాయి. దీంతో మొత్తం స్థూల జీఎస్‌టీ వసూళ్లలో దిగుమతుల వాటా గణనీయంగా పెరిగింది.

జులైలో జీఎస్‌టీ రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి రూ.29,968 కోట్లుగా నమోదయ్యాయి. రీఫండ్‌లను మినహాయించిన తర్వాత నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.81 లక్షల కోట్లుగా నిలిచింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 15.8 శాతం ఎక్కువ. ఇందులో దేశీయ నికర ఆదాయం 10.5 శాతం పెరిగి రూ.1.27 లక్షల కోట్లకు చేరగా, కస్టమ్స్ జీఎస్‌టీ నుంచి వచ్చిన నికర ఆదాయం 30.3 శాతం పెరిగి రూ.54,223 కోట్లుగా నమోదైంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో మొత్తం జీఎస్‌టీ వసూళ్లు రూ.8.43 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో ఇవి రూ.7.66 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంటే 10.1 శాతం వృద్ధి నమోదైంది. ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక ప్రకారం, జీఎస్‌టీతో పాటు ప్రాథమిక ఎక్సైజ్ సుంకంలో రాష్ట్రాల వాటాను పరిగణనలోకి తీసుకుంటే, 2026-27లో రాష్ట్రాలకు గత ఏడాదితో పోలిస్తే సుమారు రూ.1.43 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం లభించే అవకాశం ఉంది.

# ప్రాణం కోసం 5,839 మంది ఎదురుచూపు!

**బ్రెయిన్ డెడ్ దాతలే వేలాది మందికి ఆశాకిరణం**

**దేశం(2025)లో ఆరో స్థానానికి ఏపీ..**

**గత ఏడాది 93 మంది దాతలతో 301 అవయవ మార్పిడులు**

**ఈ ఏడాది ఇప్పటివరకు 56 మంది నుంచి అవయవాల సేకరణ**

**ఆగస్టు 3 అవయవదాన దినోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబం చర్చించాలి**

**మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు**

**జీవన్ ధాన్ ఆధ్వర్యంలో వైజాగ్ లో ప్రత్యేక కార్యక్రమం**

**అమరావతి, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో అవయవ మార్పిడి కోసం వేలాది మంది ప్రాణాలతో పోరాడుతున్నారు. జీవన్‌దాన్ తాజా గణాంకాల ప్రకారం 2026 జూలై 1 నాటికి మొత్తం 5,839 మంది వివిధ అవయవాల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మూత్రపిండాలు, కాలేయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వారికి బ్రెయిన్ డెడ్ (మెదడు మరణం)చెందిన వ్యక్తుల కుటుంబాలు తీసుకునే అవయవదాన నిర్ణయమే కొత్త జీవితం ప్రసాదిస్తోంది. రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతుండటంతో అవయవ మార్పిడి సేవలు కూడా విస్తరిస్తున్నాయి. గత ఏడాది 93 మంది బ్రెయిన్ డెడ్ దాతల ద్వారా ఏకంగా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగి జీవన్‌దాన్ చరిత్రలో కొత్త మైలురాయిగా నిలిచాయి. వైజాగ్ లో అవయవ దానంపై జీవన్ దా న్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పాల్గొననున్నారు రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2023లో 41 మంది దాతలు నమోదు కాగా, 2024లో 66 మందికి, 2025లో రికార్డు స్థాయిలో 93 మందికిచేరింది. ఈ ఏడాది జూలై 24 నాటికే 56 మంది దాతలు




నమోదయ్యారు. ఈ పురోగతితో బ్రెయిన్ డెడ్ అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఆరో స్థానం సాధించింది. గతంలో కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే అవయవ మార్పిడి సేవలు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి పెరిగింది.గతంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకే ఎక్కువగా పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు విజయవాడ, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు విస్తరించాయి. ముఖ్యంగా విజయవాడ పరిధిలో బ్రెయిన్ డెడ్ దాతల నుంచి జరిగిన మూత్రపిండ మార్పిడులు 2024లో ఎనిమిది మాత్రమే ఉండగా, 2025లో 42కు పెరిగాయి. జీవన్‌దాన్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న వారిలో అత్యధికంగా మూత్రపిండాల కోసం ఎదురుచూస్తున్నవారే ఉన్నారు.మూత్రపిండాలు 3,715 మందికాలేయం 2,009 మందిగుండె 96 మందిఊపిరితిత్తులు 15 మందిక్లోమగ్రంథి 4 మందిబ్లడ్ గ్రూపుల వారీగా చూస్తే ఓ' గ్రూప్‌కు చెందిన 2,600 మంది, 'బి' గ్రూప్ 1,721 మంది, 'ఏ' గ్రూప్ 1,179 మంది, 'ఏబి' గ్రూప్ 339 మంది అవయవాల కోసం ఎదురుచూస్తున్నారు. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కుటుంబం అవయవదానంపై చర్చించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. "బ్రెయిన్ డెడ్ అంటే మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిన పరిస్థితి. ఇది కోమాతో పూర్తిగా భిన్నం. కోమా నుంచి కోలుకునే అవకాశం ఉంటుంది. కానీ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి తిరిగి కోలుకునే అవకాశం ఉండదు. అలాంటి పరిస్థితిలో కుటుంబం తీసుకునే అవయవదాన నిర్ణయం గరిష్ఠంగా ఎనిమిది మంది ప్రాణాలను కాపాడుతుంది. ప్రస్తుతం 5,839 మంది దాతల కోసం నిరీక్షిస్తున్నారు. అందుకే ప్రతి కుటుంబం ముందుగానే అవయవదానంపై అవగాహన పెంచుకుని నిర్ణయం తీసుకోవాలి.దాతల కుటుంబాలకు ప్రస్తుతం రూ.10 వేలను అంత్యక్రియల కింద ఆర్థిక సహాయాన్ని అంద చేస్తున్నానీఅదననీగా సదరు కుటుంబాల త్యాగాన్ని ఎలా గుర్తించాలన్న దానిపై పరిశీల చేస్తున్నానీ" అని మంత్రి చెప్పారు. అవయవాల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పలుకుబడి లేదా దళారీలకు అవకాశం లేకుండా జీవన్‌దాన్ కేంద్రీకృత డిజిటల్ విధానాన్ని అమలు చేస్తోంది. రోగి నమోదు చేసిన తేదీ, వ్యాధి తీవ్రత, కణజాల సరిపోలిక వంటి ప్రమాణాల ఆధారంగానే అవయవాలను కేటాయిస్తున్నానీ" అని చీఫ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫీసర్ డాక్టర్ మన్మధరావు చెప్పారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# స్వచ్ఛరథం తనిఖీ చేసిన ఎమ్ పి డి ఓ

**ఆళ్లగడ్డ ఆగష్టు 1 రిపబ్లిక్ న్యూస్**

ఈరోజుఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె గ్రామంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్వచ్ఛరథం వీధి వీధి తిరుగుతున్న సందర్భంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్ పి డి ఓ మాట్లాడుతూ చింతకొమ్మాందిన్నే గ్రామ ప్రజలకు స్వచ్ఛ రథం పై అవగాహన కల్పించడంజరిగిందని ఈ స్వచ్ఛ రథం ద్వారా ప్రజల వద్ద ఉన్న పాత ఇనుము, పుస్తకములు,అట్టలు పనికి రాని పాత వస్తువులకు తదితర వాటికి కిలోల ప్రకారము స్వచ్ఛరథం ఆపరేటర్ తీసుకొని దానికి లెక్క కట్టి ప్రజలు ఇచ్చిన వస్తువులకు బదులుగాఇంటి అవసరాలకు ఉపయోగ పడే వస్తువులు అనగా గోధుమపిండి,శెనగబేడలు, చెక్కర, లాంటి తదితర వస్తువులు ఇవ్వడం జరుగుతుందని ఆ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎమ్ పి డి ఓ తెలిపారు.





# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి చేసిన ప్రిన్సిపాల్ జి. రాజశేకర్ రెడ్డి.

**ఆళ్లగడ్డ ఆగస్ట్ 1 రిపబ్లిక్ న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వంచే పంపబడిన నోటు పుస్తకాలు వైట్ 6 + లైన్ 6 మొత్తము 12 నోటు పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ +. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు అధ్యాపకులు పిచ్చుల మల్లేశ్వర రెడ్డి మరియు ఫిజిక్స్ అధ్యాపకులు ఎం పెద్దయ్య విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజశేకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇవ్వవలసిన టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఎంసెట్ మెటీరియల్, సైన్స్ విద్యార్థులకు రికార్డ్స్ , సంకల్ప్ మెటీరియల్ పూర్తిగా పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థులు ప్రభుత్వానికి తమ ధన్యవాదములు తెలియజేశారు.



## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ

### రోగుల సేవలు, ఎమర్జెన్సీ విభాగం, నూతన క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాట్లపై సమీక్ష





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై ప్రత్యక్షంగా పరిశీలన చేపట్టి పలు విభాగాలను సందర్శించారు.మొదట నెక్స్ట్ జెన్ ఈ–హాస్పిటల్‌లో రోగుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆయన, అనంతరం వివిధ ఓపీ విభాగాలను తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ విభాగాన్ని సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.డయాగ్నొస్టిక్ బ్లాక్ మూడో, నాలుగో అంతస్తుల్లో ఏర్పాటు కానున్న నూతన క్రిటికల్ కేర్ బ్లాక్‌కు సంబంధించిన అధునాతన వైద్య పరికరాలను పరిశీలించి, వాటి ఏర్పాటు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆసుపత్రి పరిశుభ్రత, నిర్వహణ, మౌలిక వసతుల పరిస్థితిని తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రోగులకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా డా. వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ తనిఖీలో సూపరింటెండెంట్‌తో పాటు సీఎస్ఆర్ఎంఓ డా. పి. పద్మజ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. వి. పద్మజ, ఆర్ఎంఓ డా. వెంకట రమణ మరియు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఎవరు ఆపేది..?

## నకిలీ చలాన్లతో ఇసుక అక్రమ రవాణా..?

**ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆరోపణలు -సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**



**ఎమ్మిగనూరు , ఆగష్టు, 1.(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**మండలంలోని తుంగభద్ర నది నుంచి నకిలీ చలాన్ల ఆధారంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం వాటిల్లుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ప్రతిరోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపు జరుగుతోందని, ఇందుకోసం ఒక్కో ట్రాక్టర్‌కు ఒక నిర్దిష్ట మొత్తాన్ని వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కొందరు రాజకీయ నాయకులు, అధికారుల సహకారం ఉందని కూడా స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గత ఆరు నెలలుగా కొత్త ఇసుక అనుమతులు జారీ చేయలేదని సమాచారం. అయినప్పటికీ, పాత చలాన్ల తేదీలను డిజిటల్ రూపంలో మార్చి నకిలీ చలాన్లతో ఇసుక రవాణా కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల కొందరు ఇసుక ట్రాక్టర్లు పట్టుబడినప్పటికీ, కౌన్సెలింగ్ ఇచ్చి విడిచిపెట్టారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమైంది. అయితే దీనిపై పోలీసు శాఖ నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.అక్రమ ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లో తుంగభద్ర నదిలో నియంత్రణ లేకుండా ఇసుక తవ్వకాలు కొనసాగితే సాగు, తాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.ఈ ఆరోపణలపై జిల్లా కలెక్టర్, మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని, నకిలీ చలాన్లు లేదా అక్రమ రవాణా జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. డిప్యూటీ తాసిల్దార్ వివరణ స్థానిక పోలీసులు మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు నిజమేనని పోలీసులు మూడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ కార్యాలయానికి ఒక లెటర్ పంపినట్లు తెలిపారు అయితే ఇసుక ట్రాక్టర్లు యజమానులు ఎవరు కూడా తమ కార్యాలయానికి రాలేదని డిప్యూటీ తాసిల్దార్ రాఘవేంద్ర తెలిపారు



# పాఠ్యపుస్తకాలు పంపిణీ : ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు.

**బాల బాలికలు ఉజ్వల భవిష్యత్తు కోసం మంచి ప్రణాళిక వేసుకొని విజయం సాధించాలి**





**పాణ్యం ప్రతినిధి ఆగస్టు 01,08, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),** నంద్యాల మండలం. ఊడుమాల్పురం గ్రామానికి చెందిన ఆర్ల శ్రీనివాసులు. అడిషనల్ఎస్పీ. తిరుపతి. విద్యాభ్యాసం. 1981–84. సంవత్సరం,ఇంటర్మీడియట్. టి. చంద్రయ్య. గవర్నమెంట్ జూనియర్ కాలేజి,పాణ్యం. హెచ్ఈసి గ్రూప్ నందు విద్యాభ్యాసం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ గా అనంతపురం జిల్లాలో ఎక్కువ కాలం సేవలందించారు. ప్రస్తుతం తిరుపతి ఏఎస్పీ గా ఉన్నారు. తను చదివిన కాలేజీ నందు బాల,బాలికలకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. బాల,బాలికలతో భవిష్యత్తు గురించి మంచి ప్రణాళికలు వేసుకుని విజయం సాధించాలని ఆయన అన్నారు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన కోరారు. తన చిన్ననాటి స్నేహితులని కలిసి ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు గవర్నమెంట్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ పి,వి రామన్ మరియు అధ్యాపక ఉపాధ్యాయ బృందానికి , శ్రీ వెంకటేశ్వర స్వామి పటంతో, శాలువాతో సత్కరించారు. స్థానికంగా ఉన్న బాల్య మిత్రులతో కలిసి కాలేజీ అభివృద్ధికి కచ్చితంగా సహాయం చేస్తామని అన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



**గుత్తి, ఆగస్టు 1:( రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి మండలం తురకపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పెద్ద ఆంజనేయులు అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని టీడీపీ నాయకులు శనివారం పరామర్శించారు. కనికిరెడ్డి విజయ్‌భరత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, హనుమంత్‌రెడ్డి, జయరాముడు, నాగేశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బోయ శంకర్, మహేష్‌కుమార్, లక్ష్మీనారాయణ, నరేష్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాడులు చేసి భూములు కబ్జా

**అధికార పార్టీ నాయకుల దౌర్జన్య కాండ**

**గోవింద్‌కు న్యాయం జరగాలి**

**రిటైర్డ్ జడ్జి కిష్టప్ప డిమాండ్**

**ప్రశ్నించేవాడు ఉంటేనే ప్రజాస్వామ్యం బతుకుతుంది**




**అనంతపురం టవర్ క్లాక్, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ నాయకులు దాడులు చేసి భూములను కబ్జా చేస్తున్నారని రిటైర్డ్ జడ్జి కిష్టప్ప మండిపడ్డారు. గోవింద్ భూములను దౌర్జన్యంగా లాక్కుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రశ్నించేవాడు ఉంటేనే ప్రజాస్వామ్యం బతుకుతుంది, లేకపోతే ప్రజాస్వామ్యం కుంగిపోతుందని ఆయన అన్నారు. శనివారం గోవింద్ భూ వివాదానికి సంబంధించిన అంశంపై ప్రెస్ క్లబ్ నందు ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు న్యాయం జరగాలని ఆయన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**పంటలు పండించడం వల్ల నాయకులు జీర్ణించుకోలేక**

ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జ్ కిష్టప్ప మాట్లాడుతూ గోవింద్ పై కక్షగట్టిన అధికార పార్టీ నాయకులు ఎలాగైనా ఆయనను తమ పార్టీలోకి చేర్చుకునేందుకు పన్నాగం పన్నుతున్నారన్నారు. అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, ప్రతిపక్ష నాయకులకు ఒక న్యాయమా అంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ సామాజిక వర్గానికి చెందిన వారు భూములు కొని, పంటలు పండించడం వల్ల అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఎలాగైనా గోవింద్ భూములను తమ సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతోనే భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. పోలీసుల తీరు హాస్యాస్పదంగా ఉందని, కోర్టు ఉత్తర్వులను బేఖాతర చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ కూడా గోవిందు కు పోలీసులు సహకరించలేదని అన్నారు.

**అధికార పార్టీ నాయకులకు తలొగ్గిన పోలీసులు**

గోవింద్ ను టార్గెట్ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. బీసీ సామాజిక వర్గాలు ఆర్థికంగా సామాజికంగా ఎదుగుతుంటే జీర్ణించుకోలేని అగ్రకులాలు జిల్లాలో బీసీల భూములపై పెత్తనం చెలాయిస్తున్నారు. అందులో భాగంగానే నేడు గోవింద్ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారన్నారు. న్యాయపరంగా అధికార పార్టీ నాయకుల పై పోరాటం చేస్తున్నామని ఇప్పటికైనా గోవింద్ కు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

**భూదందాలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయి**

పోలీస్ స్టేషన్లు, తహసీల్దార్ కార్యాలయాల్లో సామాన్య ప్రజలకు నిజంగా న్యాయం జరుగుతోందా ... ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. యువతలో చైతన్యం పెరగడం వల్లే దేశంలో కొత్త రాజకీయ శక్తులు ఆవిర్భవించాయని, నీట్ పరీక్షలలో జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా యువత చేపట్టిన నిరసనలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. యువత మేల్కొంటే వారిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఏపీలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, భూదందాలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**కోర్టు ఉత్తర్వులు చూపించినా రక్షణ కల్పించడం లేదు**

ఉరవకొండ నియోజకవర్గం విడపనగల్ మండలం వెల్పుమడుగు గ్రామం సర్వే నంబర్41లో 21 ఎకరాలకు పైగా ఉన్న భూమిని రిజిస్టర్ సేల్ డీడ్ ద్వారా చట్టబద్ధంగా బీసీ వర్గానికి చెందిన గోవింద్ కొనుగోలు చేశారని తెలిపారు. ఆస్తిపై చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ ఉంటే కోర్టు దానిని హక్కుగా గుర్తిస్తుందని చెప్పారు. గోవింద్ అల్లుడు జయకుమార్ పేరుతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు.అయితే రాజకీయ దురుద్దేశంతో కొందరు నాయకులు గోవింద్‌పై ఒత్తిడి తెస్తూ, టీడీపీలో చేరాలని వేధింపులకు పాల్పడుతున్నారని, దీంతో కోర్టు నుంచి ఇంజంక్షన్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించారన్నారు . పోలీసులకు కోర్టు ఉత్తర్వులు చూపించినా రక్షణ కల్పించడం లేదని,రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలు చట్టప్రకారం విధులు నిర్వహించాల్సి ఉండగా, రాజకీయ ఒత్తిళ్లతోనే వ్యవస్థ పనిచేస్తోందని, బడుగు, బలహీన వర్గాలపై దాడులు, భూ ఆక్రమణలు పెరుగుతున్నాయని ఆగ్రహించారు.

**రౌడీల చేతిలో ఉన్న భూములను కోర్టు ద్వారా తిరిగి పేదలకు అప్పగించాం**

వరంగల్ జిల్లాలో న్యాయమూర్తిగా పనిచేసిన సమయంలో రౌడీల చేతిలో ఉన్న భూములను కోర్టు ద్వారా తిరిగి పేదలకు అప్పగించామని గుర్తు చేశారు. పాపంపేటలో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని తప్పుబట్టారు. రౌడీలను ఉపయోగించి ప్రజల ఇళ్లను నేలమట్టం చేయడం బాధాకరమని అన్నారు.

హిందూపురంలో చిన్నారి మృతి ఘటనలో ఓ న్యాయవాదిపై దాడి జరగడం అత్యంత బాధాకరం అన్నారు. శింగనమల నియోజకవర్గంలో ఓ సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడులు జరిగాయని, రాజకీయ నాయకులు అండదండలతో భూములను లాక్కునే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఏ ప్రభుత్వం వచ్చినా బడుగు వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయని,అయితే గోవింద్‌కు పోలీసు రక్షణ కల్పించి, కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 7వ తేదీలోగా చర్యలు తీసుకోకపోతే బడుగు, బలహీన వర్గాల సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## వేడుకలకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా స్థాయిలో ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి జిల్లా స్థాయి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నందున అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వేడుకలకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పరేడ్, గ్రౌండ్ సన్నాహాలను జిల్లా పోలీసు యంత్రాంగం పర్యవేక్షించాలని, ఆగస్టు నెలలో వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని




ఆదేశించారు. మైదానం అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన బాధ్యతలను ఆర్‌డీఓ, మున్సిపల్ కమిషనర్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు, మున్సిపల్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులకు అప్పగించారు. సభా వేదిక వద్ద విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులకు తాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని, సభా ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, అత్యవసర వైద్య సేవల కోసం వైద్య సిబ్బంది, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు ఆహ్వాన పత్రికలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో



ఉంచుకొని ఎవరూ మిగిలిపోకుండా కలెక్టరేట్‌లోని జాబితా ఆధారంగా ఆహ్వాన పత్రికలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఇద్దరు ఉద్యోగుల పేర్లను ప్రశంసా పత్రాల కోసం సిఫారసు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా డీఆర్డీఏ, డ్వామా, పౌర సరఫరాలు, అటవీ, పర్యాటక, స్త్రీ శిశు సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలు, జలవనరులు తదితర శాఖలు ఆకర్షణీయమైన శకటాలను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# పత్తికొండలోనే మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలి

## కోసిగి సమీకృత హాస్టల్ మూసివేత నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ హెచ్చరిక

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**
పత్తికొండ నియోజకవర్గానికి మంజూరైన మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను నియోజకవర్గ కేంద్రం పత్తికొండలోనే ఏర్పాటు చేయాలని, కోసిగి సమీకృత హాస్టల్ మూసివేత ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.




స్థానిక సీఆర్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. సోమన్న మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తికొండ నియోజకవర్గానికి మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసినప్పటికీ, దానిని పత్తికొండలో కాకుండా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సొంత గ్రామమైన కంబాలపాడుకు తరలించేందుకు ప్రయత్నించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.
పత్తికొండలో బీసీ బాలుర వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, వ్యవసాయ కూలీలుగా జీవనం సాగించే కుటుంబాలు పిల్లలను దూర ప్రాంతాలకు పంపలేక చదువులను మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇప్పటికే కంబాలపాడులో ఎస్సీ గురుకుల పాఠశాల, బీసీ గురుకుల పాఠశాల, హైస్కూల్, హాస్టల్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, కొత్తగా మంజూరైన పాఠశాలను కూడా అక్కడికి తరలించడం సమంజసం కాదని పేర్కొన్నారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉండటంతో పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, ఆస్పరి, దేవనకొండ మండలాలకు చెందిన విద్యార్థులకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలను పత్తికొండలోనే ఏర్పాటు చేయాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.
అదేవిధంగా కోసిగి మండలంలోని సమీకృత హాస్టల్‌ను విద్యార్థులు లేరనే కారణంతో మూసివేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం ఏఐఎస్ఎఫ్ గతంలో పోరాటాలు చేసి, కేసులు ఎదుర్కొని, జైలుకు వెళ్లి 2012లో సొంత భవనాలతో సమీకృత హాస్టల్‌ను సాధించుకుందని గుర్తు చేశారు.
ప్రస్తుతం హాస్టల్‌లో 75 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తప్పుడు రికార్డులతో హాస్టల్ మూసివేతకు ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పే ప్రభుత్వం హాస్టళ్లను మూసివేయడం ద్వారా విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు అభి, నాగరాజు, నాయకులు కాసిం, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అర్బన్ మండల కార్యాలయ రికార్డు గది, కార్యాలయ నిర్వహణను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్




**నంద్యాల బ్యూరో, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ శనివారం నంద్యాల అర్బన్ మండల కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డు గది (రికార్డ్ రూమ్), కార్యాలయ నిర్వహణ, వివిధ శాఖలకు సంబంధించిన దస్త్రాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను శాఖల వారీగా క్రమబద్ధంగా భద్రపరచాలని, పాత రికార్డులను నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యాలయంలోని ఫైళ్ల నిర్వహణ, రిజిస్టర్లు, కార్యాలయ పరిశుభ్రత, రికార్డుల భద్రత తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత, వేగం, సమర్థత పెంపొందేలా కార్యాలయ నిర్వహణ ఉండాలని, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు..ఈ తనిఖీలో నంద్యాల అర్బన్ తహసీల్దార్‌తో పాటు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్




**గుత్తి, ఆగస్టు 1: (పబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న కాలనీ మహిళలు తాగునీటి కోసం శనివారం రోడ్డెక్కారు. ఖాళీ బిందెలను చేతబట్టి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో తాడిపత్రి రోడ్డులో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. కాలనీలో గత 20 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు.తాగునీటి సమస్యతో కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని మహిళలు స్పష్టం చేశారు.

# గుమ్మనూరు గ్రామంలో ఆగస్టు 5 శ్రీ సుంకులమ్మ దేవి 11వ సంవత్సర గంగ పూజ

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ




**చిప్పగిరి, ఆగస్టు, 1,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామంలో ఆగస్టు 5వ తేదీ శ్రీ సుంకులమ్మ దేవి 11వ సంవత్సర గంగపూజ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు, కావున గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సుంకులమ్మ దేవి భక్తులు అందరూ భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మనీ, గ్రామం పెద్దలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఒక వరం

### సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు




**చిప్పగిరి, ఆగస్టు, 1,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఒక వరం అని, చిప్పగిరి కి చెందిన జయమ్మ అనే మహిళకు 15 వేలు రూపాయలు పెన్షన్ వచ్చిందని తెలిపారు, ఈ కార్యక్రమం ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకే నిర్వహించామని తెలిపారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోవిందరాజులు, మల్లయ్య, కుక్క వీరేంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొంతలపాడు గ్రామంలో దళితులు పేదలకు గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాలను చూపించండి

### ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన కొంతలపాడు గ్రామ రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి

### కెవిపిఎస్ మండల అధ్యక్షులు మద్దిలేటి వ్యాకాస మండల కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజుఓర్వకల్లు మండలం కొంతలపాడు గ్రామంలోని దళితులు బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కి కెవిపిఎస్ మండల అధ్యక్షులు మద్దిలేటి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ వినతి పత్రం



ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంతలపాడు గ్రామంలో దళితులు పేదల సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం మరియు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఇద్దరూ ఒకటేనని నిరూపితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నా ఏమాత్రం కనికరం లేదని విమర్శించారు ఇప్పటికైనా తక్షణమే స్పందించి గత ప్రభుత్వంలో ఇచ్చిన 96 ఇంటి పట్టణాలకు నెంబర్లు వేసి ఎవరి స్థలం ఎక్కడ ఉందో చూపించాలని మరియు ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలి - ఎస్సై జగన్మోహన్



**బండి ఆత్మకూరు, ఆగస్టు 01,( రిపబ్లిక్ న్యూస్):-** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని సింగవరం,ఎరుకల కాలనీ గ్రామాల్లో పర్యటించి వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఆటోవాలాలు పరిమితికి మించి ప్రజలను ఆటోలో ఎక్కించుకోవద్దని కోరారు. అధిక లోడ్ వల్ల ప్రమాదాల భారిన వాడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆటోవాలాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై హెచ్చరించారు. లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ క్రమంలో సైబర్ నేరాల పట్ల ఆయన అవగాహన కల్పించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరిపర్వతమ్మ

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ పార్వతమ్మ




**కల్లూరు ప్రతినిధి, ఆగస్టు 01(రిపబ్లిక్ న్యూస్)** కల్లూరు మండలం వీకర సెక్షన్ కాలనీ వాసు హోటల్ మెయిన్ రోడ్డు నందు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బందితో ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ మరియు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్ ,బూత్ ఇన్చార్జిలు బాలకృష్ణ, వెంకటేష్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెన్షన్ పంపిణీతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**ఎమ్మిగనూరు, ఆగస్టు 1: (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, పట్టణ ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ముల్లా కలీముల్లా, మాజీ కౌన్సిలర్ ఇషాక్ నాయకత్వంలో శనివారం "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా వార్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ



సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షుడు చాంద్ బాషా, బాలచంద్ర, రాజు, ఇస్మాయిల్, హిదాయతుల్లా, అమానుల్లా, కార్యకర్తలు, వార్డు సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తల్లిపాలు పసిబిడ్డ ఆరోగ్యానికి దివ్య ఔషధం - సూపర్వైజర్ రమాదేవి



**బండి ఆత్మకూరు, ఆగస్టు 01, (రిపబ్లిక్ న్యూస్):-** అప్పుడే పుట్టిన పసిబిడ్డకు తల్లి ముర్రుపాలు మొదటి టీకా అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. తల్లిపాల విశిష్టతను తెలియజేసేందుకు ప్రతిఏటా ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందనీ ఆమె తెలిపారు. ఇందులో భాగంగా తొలిరోజు శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కాగా సంత జూటూరు అంగన్వాడి కేంద్రంలో ఆమె వివిధ శాఖల అధికారులతో కలిసి గర్భవతులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.బిడ్డ పుట్టిన అర్ధగంటలోపే తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనీ తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అంగన్వాడి కేంద్రంలో అందించే బాలామృతం, ఇంట్లో తయారు చేసిన అనుబంధ ఆహారం మాత్రమే పిల్లలకు పెట్టాలన్నారు. రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించాలని సూపర్వైజర్ సూచించారు.
తల్లిపాలు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు మెదడు ఎదుగుదలకు దోహదపడి జ్ఞాపక శక్తి పెరుగుతుంది. ముర్రుపాలు తాగిన పిల్లలకు తెలివితేటలు . అంతేకాకుండా తల్లి బిడ్డల మధ్య ఆప్యాయత అనుబంధం పెరుగుతుంది. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా. ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు మొదటి వారంలో కలిగే పచ్చకామెర్లను నివారిస్తాయి.
బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లికి కూడా అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. బిడ్డలకు పాలిచ్చే తల్లులలో బ్రెస్ట్ క్యాన్సర్ అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ. ప్రసవానంతరం అయ్యే రక్తస్రావం అదుపులోకి వస్తుంది. పాలిస్తున్న తల్లులలో త్వరగా గర్భం ధరించే అవకాశాలు తక్కువ అనీ తెలిపారు. పంచాయితీ సెక్రటరీ వెంకట చౌదయ్య, ఏయన్ యం వీరమ్మ మాట్లాడుతూ నేడు ఫ్యాషన్ తలంపుతో తల్లులు పిల్లలకు పాలు ఇవ్వకుండా పోతపాలు, సెరిలాక్ వంటి అంగళ్లలో దొరికే పదార్థాలు
అందించడం వలన పిల్లల శారీరక మానసిక ఎదుగుదలలో లోపాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్, అంగన్వాడీ టీచర్లు శ్యామల,రేష్మ, స్వర్ణ పాల్గొన్నారు

# ప్రజల గడపకే సంక్షేమం.. సూపర్ సిక్స్‌తో ప్రతి కుటుంబానికి భరోసా!

### కప్పట్రాల్లా గ్రామంలో పింఛన్ పంపిణీ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్న :-కప్పట్రాల్లా బొజ్జమ్మ

**దేవనకొండ ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలం, కప్పట్రాల్లా గ్రామం లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వాల్మీకి/బోయ సంక్షేమ & అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ అన్నారు.శనివారం కప్పట్రాల్లా గ్రామంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు.



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువ నాయకుడు నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు. ప్రజా సంక్షేమం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువత ఉపాధి, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలకు



మెరుగైన పాలన అందించగలమని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కప్పట్రాల్లా గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజల ఇంటి ముంగిటకే వచ్చి సమస్యలు తెలుసుకోవడం అభినందనీయమని అన్నారు.
"మాట ఇచ్చాం... మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రజల నమ్మకమే మా బలం... ప్రజా సంక్షేమమే మా లక్ష్యం... సంక్షేమం ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి గ్రామానికి" అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ప్రజా సేవలో నిరంతరం ముందుకు సాగుతోందని బొజ్జమ్మ స్పష్టం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### ఇంటి స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలి

**గుత్తి, ఆగస్టు 1:( రిపబ్లిక్ న్యూస్)**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుత్తి జర్నలిస్టులు శనివారం తహశీల్దార్ పుణ్యవతిని కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిజం రంగంలో పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు కనీస వసతులు, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.
జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మస్తాన్, రమేశ్, శ్రీనివాసబాబు, రామకృష్ణ తదితరులు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్‌ను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించారు.



**ఇంటి స్థలాలు మంజూరు చేయాలి**
గుత్తి ప్రాంతంలో పలువురు జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల కోసం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్లు**
దీర్ఘకాలంగా జర్నలిజం రంగంలో పనిచేసి ప్రస్తుతం వయోభారంతో ఉన్న జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని యూనియన్ నాయకులు కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని స్వీకరించిన తహశీల్దార్ పుణ్యవతి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాసులు, గోవిందరాజులు, ఎల్లప్ప, ఓబులేష్,భాష, విశ్వనాథ్, ఖాదర్, పూర్ణచంద్రరావు, సునీల్, రాజు, మోహన్ బాబు, భాష, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ.

## మందల నాగేంద్ర.

**రైల్వే కోడూరు ఆగస్టు 1 రిపబ్లిక్ న్యూస్.**
మానవత్వం చాటుకొనే వ్యక్తులు సమాజంలో ఏదో ఒక మూలన ఉంటారు అనడానికి నిదర్శనం విజయమ్మ,రైల్వే కోడూరు నియోజకవర్గం కొత్త బజార్ లోని డబ్ల్యు ఎం రామచంద్రయ్య వర్ధంతి సందర్భంగా శనివారం రాముల వారి దేవాలయంలో శ్రీ బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు బోలా శంకర్ సేవాసమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర చేతుల మీదుగా విజయమ్మ పంపిణీ చేయడం జరిగినది, డబ్ల్యూఎం రామచంద్రయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు విజయమ్మ తమ మామగారి వర్ధంతి సందర్భంగా పద్మ సావిత్రమ్మ అనే నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ మీ బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నో






కార్యక్రమాలను నిర్వహించడం చూసి నేను కూడా మీ సమస్త ద్వారా ఉడతా భక్తిగా నా వంతు సహకారం ఎంతో కొంత నాకు తోచిన ఇద్దరికీ సహాయం చేయాలని బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర ని సంప్రదించగా వెంటనే స్పందించి ఇద్దరి నిరుపేద కుటుంబాలకు బియ్యము ఉప్పు పప్పు తదితరనిత్యవసర సరుకులను మా సంస్థ ద్వారా పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అలాగే మా సంస్థ ద్వారా ఎవరైనా సహాయక సహకారాలు అందించాలంటే మా బోలా శంకర్ సేవా సమితిని ఈ మొబైల్ నెంబర్ 8522071646 ద్వారా సంప్రదించాలన్నారు, అలాగే శనివారంఈ కార్యక్రమంలో బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర, మరియు చెన్నం శెట్టి రమేష్,ఎస్ మల్లికార్జున, తన్నీరు ఆంజనేయులు, యనమల రత్తయ్య,ఎం కుమార్, పవన్ సాయి, మహంకాళి సుబ్రహ్మణ్యం, పి రాజేశ్వరమ్మ, బుడిగ శివయ్య,,పి సుబ్బరాయుడు, ఎస్ శంకరయ్య,గంగయ్య, సి నర్సింహులు, మహంకాళి మనోజ్,నార్జాల నిర్మలమ్మ, నార్జాల ప్రభావతి,సోడి శెట్టి లతా,ఎస్ నలిని, టి భగవాన్ పాల్గొన్నారు

# వరి వెదజల్లే పద్ధతి.. రైతులకు పెట్టుబడి ఆదా

**బండి ఆత్మకూరు, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):-** రైతులు వరి సాగులో మెలకువలు పాటించి పెట్టుబడి ఆదా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని అయ్యవారి కోడూరు గ్రామంలో వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరి పంటను సిబ్బందితో కలిసి పరిశీలించారు. సంప్రదాయ వరి సాగుకు భిన్నంగా నీటి వినియోగం,పెట్టుబడి వ్యయం తగ్గించుకొని మెట్ట పద్ధతిలో అధిక విస్తీర్ణంలో రైతులు వరి సాగు చెప్పటం వల్ల శ్రమ కూడా తగ్గుతుందని ఏఓ పేర్కొన్నారు. ఇప్పటికే డ్రై సోయింగ్ విధానంలో ఎకరాకు 5 వేల ఖర్చు తగ్గడమే కాకుండా.. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చి.. దిగుబడి కూడా పెరుగుతుండటంతో మండలంలో చాలా మంది రైతులు ఈ విధానానికి ముగ్గు చూపుతున్నారని ఏవో తెలిపారు. అయితే అధిక దిగుబడులను పొందాలంటే సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆయన సూచిస్తున్నారు. డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా పంట 7 నుండి 10 రోజులు ముందగానే కోతకు వస్తుందన్నారు. నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేసే పని ఉండదు. కాబట్టి సాగు ఖర్చు ఎకరానికి రూ. మూడు వేల నుంచి రూ 5 వేల వరకు తగ్గుతుందనీ చెప్పారు. మొక్కల సాంద్రత సరిపడా ఉండటం వలన



దిగుబడి 10 నుండి 15 శాతం వరకు పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తుకొని కూలీల కొరతను అధిగ మించవచ్చున్నారు. ప్రతి కూల వాతావరణ పరిస్థితులలో ఇలాంటి పద్ధతి పంట కోల్పోకుండా చేతికి వచ్చే అవకాశం ఉందన్నారు.నీరు అందుబాటులో ఉన్నప్పుడే వరిసాగు చేసుకునే అవకాశముంది. అయితే ఈ విధానంలో కలుపు సమస్య అధికంగా ఉంటుంది. కలుపు నివారణ చర్యలు చేపడుతూనే సకాలంలో ఎరువుల యాజమాన్యం చేపట్టాలి అని వారు తెలిపారు. భూమికి ఎంత మేర పోషకాలు అవసరమో.. అంతే వేయడం వల్ల పెట్టుబడులు కూడా తగ్గుతాయన్నారు. వరికి ముఖ్యంగా నత్రజని, భాస్వరం, పొటాష్ అధికంగా అవసరమైన పోషకాలు. వీటితో పాటు సూక్ష్మపోషకాల లోపాలు రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు పెంపు**
ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద గ్రామ యూనిట్ తీసుకొని ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తారన్నారు. వరి సాగును మండల యూనిట్ గా తీసుకుంటారన్నారు. మొక్కజొన్న, మినుము, కొర్ర ,సజ్జ పంటలు జిల్లా యూనిట్ గా తీసుకుంటారని తెలిపారు. జొన్న పంటలకు ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవడానికి ప్రభుత్వము ఆగస్టు 15 వరకు పొడిగించినట్లు ఏఓ తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణం పొందిన రైతులు బ్యాంకు శాఖ నందు బీమా పొందవచ్చన్నారు. రుణం పొందని రైతులు సమీప మీ సేవ కేంద్రాలు, సిఎస్సి సెంటర్లలో నమోదు చేసుకోవాలని వారు సూచించారు. అలాగే వరి పంటకు ప్రత్యామ్నాయంగా పెసర, ఆముదం, నువ్వులు, కొర్ర, సజ్జ లాంటివి సాగు చేయాలని, ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంట మరియు నోటిఫైడ్ పంటలకు బీమా నమోదు చేయించుకోవాలని ఏఓ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది హిమ బిందు, శ్రీనివాసరెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి..

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు పరిహారంగా ఇవ్వాలి.**

**బ్యాంకుల్లో ఉన్న రైతుల అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలి..**

**తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి సిపిఐ, ఏపీ రైతు సంఘం డిమాండ్..**







**దేవనకొండ ఆగస్టు1(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి బ్యాంకుల్లో ఉన్న రైతుల అన్ని రకాల అప్పులు రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన కరువు పరిశీలన జీపు జాత దేవనకొండకు వచ్చిన సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకాశం వైపు ఆశగా చూస్తూ విత్తనాలు చల్లిన రైతన్నకు ఈ ఏడాది ప్రకృతి తీవ్ర నిరాశనే మిగిల్చిందన్నారు. కర్నూలు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు ఇప్పుడు పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. కుటుంబ పోషణ ఎలా చేయాలన్న ఆందోళనలో అనేక మంది రైతులు రోజులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతు కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు చెల్లించిన పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించి, ఇప్పటికే రైతులు చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో తిరిగి జమ చేయాలని కోరారు. అలాగే కరువు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, పంట నష్టానికి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.
జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 3న అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.రాజకీయాలకు అతీతంగా రైతు సోదరులంతా ఈ ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యుడు కారన్న, రైతు సంఘం జిల్లా నాయకులు తిమ్మప్ప సిపిఐ రైతు సంఘం నాయకులు బజారి వీరాంజి భాస్కర్ లక్ష్మన్న శ్రీనివాసులు రామాంజి రాహుల్, భూసల రామాంజి మధు నాగేంద్ర రామస్వామి మల్లి, టక్కు.రామంజి పలువురు రైతులు పాల్గొన్నారు.

# విడపనకల్లు ఘటనపై విచారణ జరపాలి

### ఇన్‌చార్జి డీఈఓకు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వినతిపత్రం



**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**
విడపనకల్లు మోడల్ స్కూల్ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినుల మధ్య చోటుచేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ విడపనకల్లు మోడల్ స్కూల్‌లో జరిగిన ఘటన విద్యార్థుల భద్రతపై నెలకొన్న లోపాలను వెలుగులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ఘటన అనంతరం విద్యార్థినులకు సకాలంలో వైద్యసేవలు అందించడం, తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరిగిందనే ఆరోపణలపై విచారణ చేపట్టాలని కోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యాసంస్థలో మానసిక ఆరోగ్య నిపుణులతో క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నగర ప్రధాన కార్యదర్శులు ఫయాజ్, పులి కార్తికేయ, మనోజ్, నరేష్, శేఖర్, బబ్లు, మణికంఠ, బాబా ఇమ్రాన్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామం మన అభివృద్ధి ధ్యేయంగా ప్లాస్టిక్ నియంత్రణ, పరిశుభ్రత అవగాహన కార్యక్రమం

### స్వచ్ఛందంగా చెత్త సేకరించిన యువత, విద్యార్థులు, గ్రామ పెద్దలు





**దేవనకొండ, ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
“మన గ్రామం మన అభివృద్ధి” అనే ధ్యేయంతో దేవనకొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్లాస్టిక్ నియంత్రణ, పరిశుభ్రత అవగాహన కార్యక్రమంస్ఫూర్తిదాయకంగా సాగింది. కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా పాల్గొని బస్‌స్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను సేకరించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను ఇష్టానుసారంగా వేయకుండా, చెత్త సేకరణ సిబ్బంది వచ్చినప్పుడు వారికి చెత్తను అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, దుకాణాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దేవనకొండను పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దవచ్చన్నారు.వ్యాపారులు కూడా పారిశుద్ధ్య కార్యక్రమానికి సహకరించాలని, దుకాణాల వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను రోడ్లపై వేయకుండా తగిన విధంగా నిర్వహించాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కొరత కారణంగా అనేక వీధుల్లో డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉన్నందున ప్రజలు కూడా తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో కూడా చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న జూ=ణ, పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. దేవనకొండలో చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిశీలించి, ప్రజలు, యువత, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో పాటు పాల్గొనలేకపోయిన ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిని కోరుకునే వారేనని అన్నారు. రాజకీయాలు, వర్గాలు, భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని త్వరలోనే దేవనకొండ గ్రామ అభివృద్ధి కమిటీని మరింత విస్తృతంగా ఏర్పాటు చేసి, గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.“విమర్శలతో సమస్యలు పరిష్కారం కావు.. మనమంతా కలిసి పనిచేసినప్పుడే మన గ్రామం అభివృద్ధి చెందుతుంది” అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# భ్రూణ హత్యలపై నిఘా పెంచాలి

### అనంతపురం కలెక్టర్ ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**
భ్రూణ హత్యల నిరోధానికి, నిఘా ఉంచేందుకు స్కానింగ్ సెంటర్ ల మీద ఆరోపణలు విచారించేందుకు పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సేవలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భ్రూణహత్యల నిషేధ చట్టం అమలు కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని (పిసి&పీఎన్డిటి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంకి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ) జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ సత్యవాణి, ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిసి, పీఎన్డిటి చట్టం అమలును సమీక్షిస్తూ జిల్లాలో రోజురోజుకు క్షీణిస్తున్న లింగ నిష్పత్తి ఉన్న ఎల్లనూరు, వజ్రకరూరు మండలాల్లో జరిగిన అబార్షన్లు వివరాలను పరిశీలించి, ఆయా మండలాల్లో ప్రత్యేక శ్రద్ధతో అబార్షన్లకు కారణాలను విశ్లేషించాలని, సంబంధిత నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారీగా గుర్తించి అవగాహన శిబిరాలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో ఆడ సంతానం తక్కువగా నమోదు అవుతున్న దానికి కారణాలను గుర్తించాలని ఆదేశించారు. నిజంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరిగి అబార్షన్లు జరిగి ఉంటే వివరాలు సేకరించి లింగ నిర్ధారణ జరిగిన స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఏ.ఆర్.టి , సరోగసి యాక్ట్ -2021 ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా అమలు చేయాలని ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 12 ఏ.ఆర్.టి హాస్పిటల్స్ ఉండగా, ఆయా ఆస్పత్రులను తనిఖీ చేయాలని, ఆయాచోట్ల ఆన్లైన్లో ఫిర్యాదుల నమోదుకు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వెట్టిచాకిరి అనేది లోతుగా పాతుకుపోయిన ఒక మోసం, తదితర పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్, ఫోక్సో కోర్ట్ జడ్జి, తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, గైనకాలజిస్ట్ డా.సుచిత్ర, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భానుజా, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ.నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారులు వేణు గోపాల్, విజయ భాస్కర్, వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారు ఆశారాణి, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పంటల భీమా నమోదు గడువు పెంచాలి : వైకాపా

**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 01 రిపబ్లిక్ న్యూస్**



పంటల భీమా నమోదు గడువును పెంచాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అగ్గిదేవర వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్2026 సీజన్‌కు సంబంధించి వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం నమోదు ప్రక్రియను జూలై 31 వరకు ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయితుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారని దీనివల్ల రైతులు పంట నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున భీమా సదుపాయాన్ని మరింతగా గడువు పెంచాలని ఆయన అన్నారు అంతేకాకుండా సంబంధిత సర్వర్లు పనిచేయకుండా పోవడంతో ఆలస్యం అవుతుందని రైతుల కోసం ప్రభుత్వం గడువు పెంచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బోయకొండ గంగమ్మ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు శెట్టిపేట శంకరప్ప, వైకాపా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నరేష్, వైకాపా జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి శంషీర్ బాషా,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ విజయ్,యల్లకుంట్ల వైకాపా గ్రామపంచాయతీ అధ్యక్షులు సొరకాయల సురేష్,గణేష్,ప్రసాద్,నారాయణ రెడ్డి,కొండయ్యగారిపల్లి వంశీ,కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు

## చిన్నకొండామర్రిలో లంపిస్కిన్ నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం

**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 01 రిపబ్లిక్ న్యూస్**



చౌడేపల్లి పరిధిలోని చిన్నకొండమర్రి గ్రామంలో శనివారం పాడిపశువులకు లంపిస్కిన్ (ముద్ద చర్మవ్యాధి) సోకకుండా నివారణ టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ (మదనపల్లె) డాక్టర్ శ్రీనివాసులు నాయుడు, డాక్టర్ పవన్ కుమార్(చౌడేపల్లి ) కలిసి అధికారికంగా ప్రారంభించారు. నెల రోజుల పాటు టీకాల పంపిణీ ఈ వ్యాధి నివారణ టీకాల ప్రక్రియను ఈ రోజు నుండి ఆగస్టు 31 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నారు. ఈ గడువులోగా మొత్తం 13,000 డోసుల టీకాలను పాడిపశువులకు వేయాలని లక్ష్యంగా నిర్ధారించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఈ సీజన్‌లో పశువులకు ముద్ద చర్మవ్యాధి సోకకుండా ఉండేందుకు పశువుల పాకల్లో రాత్రి వేళల్లో వేపాకు పొగ వేయాలని సూచించారు. దీనివల్ల ఈగలు, దోమలు పశువుల వద్దకు రాకుండా నివారించవచ్చని, తద్వారా పశువులను వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. చర్మంపై చిన్న చిన్న గడ్డలు లేదా నోడ్యూల్స్ ఏర్పడటం; ఆ తర్వాత అవి పగిలి రక్తం కారడం లేదా పుండ్లు కావడం. పశువులకు అధిక జ్వరం ఉండటం. కళ్ల నుండి నీరు కారుతూ ఉండటం. చర్మం కింద ఉండే శోషరస కణుపుల వాపు. ఆకలి మందగించడం. పాల దిగుబడి గణనీయంగా తగ్గడం. కావున పాడి రైతులు వెంటనే సమీప రైతుసేవా కేంద్రాలు, గ్రామీణ పశువైద్యశాల సిబ్బంది ద్వారా తప్పనిసరిగా పాడిపశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు.అలాగే, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉన్నందున మేలుజాతి పశుగ్రాసాలను పెంపొందించుకోవాలని పాడిరైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్డిప్రసాద్, భాస్కర్ రావు స్థానిక పాడిరైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ షాక్.. 500 మంది టిడిపీలో చేరిక





**ఎమ్మిగనూరు, ఆగస్టు 1,( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**ఎమ్మిగనూరు పట్టణంలోని 7, 8, 9 వార్డులకు చెందిన దాదాపు 500 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ, మైనారిటీ కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో ఘనంగా చేరారు.వైసీపీలో జరుగుతున్న అరాచకాలు, కుట్ర రాజకీయాలు, ప్రజావ్యతిరేక విధానాలపై విసుగు చెందడంతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టిడిపీలో చేరినట్లు నాయకులు తెలిపారు.పట్టణ సెక్రటరీ కదిరికోట అనిల్ కుమార్, వార్డు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు, కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసమే ఈ భారీ చేరికలకు కారణమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టైటస్ ప్రతాప్, అఖిల్, శశవాలి, సాగర్, ఎస్. విజయ్, ఎస్. ప్రవీణ్, శాలెం, ఆర్యన్, శాంతన్న, బి. జయరాజు (బీఎస్పీ నాయకులు), దీవెనమ్మ, వినయ్, జే. చిన్న, బి. మోషెన్న, జే. సతీష్ తదితరులు టిడిపీలో చేరారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద
# రూ.30 లక్షల ఆర్థిక సాయం పంపిణీ

-కోవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు యువతకు చెక్కుల అందజేత

-చెడు అలవాట్లకు దూరంగా ఉండి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ డా. ఏ.సిరి సూచన







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**

కోవిడ్-19 మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు యువతకు ప్రధానమంత్రి కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద రూ.30 లక్షల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అందజేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వంశీ, ఇందుప్రియ (కవలలు)లకు రూ.20 లక్షలు, దినేష్‌కు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల అండ లేకపోయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు కోసం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అందించిన ఆర్థిక సహాయాన్ని ఉన్నత విద్య, ఉపాధి మరియు భవిష్యత్తు అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి మాంటిసోరి పాఠశాలలో చదువుతున్న సాహిత్య, రామ్ వర్ధన్ (అక్కాచెల్లెళ్లు)లతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకుని, కష్టాలను అధిగమించి ధైర్యంగా ఎదగాలని, సంతోషంగా జీవించాలని ప్రోత్సహించారు.ఇటీవల వివాహం చేసుకున్న ఇందుప్రియను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, శాలువా, పండ్లతో సత్కరించారు. ఆమె దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వంశీ తన పెన్సిల్ ఆర్ట్ నైపుణ్యంతో గీసిన జిల్లా కలెక్టర్ చిత్రపటాన్ని ఆమెకు బహూకరించారు. అలాగే రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఆహారంలో అదనపు చక్కెర ఇవ్వకూడదనే అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి విజయ, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, చిన్నారులు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.







# పేదలకు అండగా 'ఎన్టీఆర్ భరోసా'

### లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసిన సచివాలయ సిబ్బంది



**గుత్తి, ఆగస్టు 1: (రిపబ్లిక్ న్యూస్)**





పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం గుత్తి పట్టణం, మండలంలోని వివిధ వార్డులు, గ్రామాల్లో శనివారం కొనసాగింది. సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకుల సమన్వయంతో లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.పెన్షన్ కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం కల్పించిన విధానంలో భాగంగా సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి నగదు పింఛన్లు అందించారు. ఉదయం నుంచే ఆయా వార్డులు, గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర లబ్ధిదారులకు సిబ్బంది పింఛన్లు అందిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు తమ కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పలువురు లబ్ధిదారులు పేర్కొన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్ అందడం వల్ల మందులు, నిత్యావసర సరుకులు, ఇతర కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతోందని తెలిపారు. పింఛన్ మొత్తాన్ని సకాలంలో అందజేస్తున్న ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.గుత్తి పట్టణంలోని అన్ని వార్డులతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లోనూ పంపిణీ ప్రక్రియను సిబ్బంది పర్యవేక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ అందేలా చర్యలు తీసుకున్నారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించి అర్హులకు పింఛన్ అందించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పింఛన్ వ్యవస్థను అమలు చేస్తోందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన పింఛన్ మొత్తాన్ని స్వీకరించి, అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. వార్డులు, గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, జిల్లా ఉపాధ్యక్షుడు బద్రివల్లి, పట్టణ అధ్యక్షుడు ఎం కే చౌదరి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్,శ్రీనివాసులు, పవన్, రవి, కొనకొండ్ల సూరి, మాజీ కౌన్సిలర్ సుంకన్న, కిట్ట యాదవ్, సురేంద్ర యాదవ్, అరవింద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే మెగా డీఎస్సీపై ఆరోపణలు

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
### ప్రజలు అభివృద్ధిని స్వాగతిస్తున్నారు
### ఇంటింటికీ ప్రచారం .. పింఛన్ల పంపిణీ

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురంలో ఓ పెద్దమనిషి రాజకీయ ఉనికి కోసం మెగా డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రతిరోజూ ఏదో ఒక నిరసన కార్యక్రమానికి దిగుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీతో పాటు 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు.

**నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ**

ముందుగా 40వ డివిజన్ ఆజాద్‌నగర్‌లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనంతరం నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. తర్వాత 7వ డివిజన్ వేణుగోపాల్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా,



కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

**రూ.200 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, మౌలిక వసతుల అభివృద్ధి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు ధైర్యంగా వివరిస్తున్నామని అన్నారు. చెప్పుకునేందుకు అంశాలు లేకపోవడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గత ఐదేళ్లలో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. రెండేళ్లలోనే రూ.200 కోట్లతో రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీని వివాదాలకు తావు లేకుండా నిర్వహించి



16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు.

**అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను కూడా ఎమ్మెల్యే తప్పుబట్టారు. గతంలో భోగాపురానికి ఎర్రబస్సు కూడా రాదని వ్యాఖ్యానించిన ఆయన, ఇప్పుడు విమానాశ్రయాన్ని తానే తీసుకొచ్చానని చెప్పుకోవడం సరికాదన్నారు. అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టును కూడా నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

## 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్, ఎస్పీ




**నంద్యాల క్రైం, ఆగస్టు 1, (రిపబ్లిక్ న్యూస్):** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నంద్యాల జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి,జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అభివృద్ధి కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు శాఖ తరఫున స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ భద్రత, పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ గారితో పాటు జాయింట్ కలెక్టర్ సురజ్ ధనుంజయ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్. ఖాదర్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తమమని, ఉన్నత లక్ష్యాలతో చదవాలి - రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్





**రాయికల్ మండలం ఆగస్టు,01 ( రిపబ్లిక్ న్యూస్ )** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని అవి సాధించేలా క్రమశిక్షణ తో చదవాలని జగిత్యాల్ జిల్ల రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ను సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ, తాను ఇదే పాఠశాలలో పదవతరగతి వరకు చదివానని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ పాఠశాల లో చదివినవారు చాలా ఉన్నతస్థాయిలో ఉన్నారని తెలిపారు. పాఠశాల భౌతిక అవసరాలు తీర్చడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ యం.డి.రాజమహ్మద్ పాల్గొన్నారు.

## ధావన్ పెల్లి కొండలపై బండరాల్ల మధ్యలో “ఉప్పొంగుతున్న నీటి ప్రవాహం“

**రాయికల్ మండలం ఆగస్టు,01( రిపబ్లిక్ న్యూస్)**



కొండలామీద ,బండరాల్ల మధ్య నీటి ప్రవాహం ఉప్పొంగుతున్న జలము జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం దావనపల్లి అడవిలో ప్రత్యక్షమైంది ఇలా బండరాళ్ల మధ్య నుండి నీరు రావడం విచిత్రమని ఆ పరమశివుడి తలలో ఉన్న గంగ ఈ విధంగా ప్రవహిస్తుందని అందరు తండోపతండాలుగా వెళ్లి చూస్తూ ఉన్నారు విచిత్ర అనుభూతిని, నిరు కూడా తీయగా ఉన్నాయని వచ్చిన పర్యటకులు చెప్తున్నారు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని కొండ చెరువులో భారీగా వరద నీరు వచ్చి చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ అడవిలో ఉన్న నీరు వృధాగా గోదావరి నదిలో కలిసిపోతున్నాయి వృధాగా పోతున్న నీరు అక్కడ చెక్ డ్యాం నిర్మిస్తే రైతులకు ఉపయోగపడుతుంది తప్పనిసరి చెక్ డాం నిర్మించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమాల రేవంత్ రెడ్డి లను కోరిన సర్పంచ్ ప్రసాద్, పాలకవర్గం, గ్రామ ప్రజలు కోరుతున్నారు

## రాయికల్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త మ్యాకెల గంగాధర్ మృతి

**రాయికల్ మండలం ఆగస్ట్,01( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టనానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, వ్యాపార దిగ్గజం మ్యా కెల గంగాధర్ మృతి చెశీదాడు కొన్ని రోజుల నుండి మూత్రపిండాల వ్యదితో బాధపడుతూ ఈరోజు ఆస్పత్రిలో మరణించాడు ఈయన మారణ పట్ల చిన్ననాటి స్నేహితులు గట్టు వెంకట నరసయ్య, మ్యాకెల వెంకటి, ఉడుత రాజన్న,కడుకుంట్ల గంగధర్, తాటిపాముల విశ్వనాదం, తుమ్మ రాజేశం చాలా బాధపడి ఒక మంచి స్నేహితుని కోల్పోయామని ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు ఆయన మృతి పట్ల రాయికల్ పట్టణనికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ ఎద్దండి భూమిరెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గన్నవరం ప్రభాకర్, పడిగల రవీందర్ రెడ్డి, గట్టు లక్ష్మి నరసయ్య, గట్టు రాజనర్సయ్య,రమేష్ నర్సయ్య, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, రాయికల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, తురగా శ్రీధర్ రెడ్డి, రాయికల్ వెంకటరమణ మెడికల్ అధినేతలు బుడికె గంగన్న,రాజశేఖర్, సుంక శంకర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ షఫీషిర్, జగిత్యాల్ జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి, సౌదీ అరేబియా రియద్ సట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, బూర్ల గంగారం, గజేంగి అశోక్, సంతాపం తెలిపారు ఆయన మృతి పట్ల రాయికల్ పట్టణం శోఖ సముద్రంలో మునిగిపోయింది విషధఛాయలు అలుముకున్నాయి మ్యాకల గంగాధర్ ఆరుగురు అన్నదమ్ములు అందరిని వ్యాపారాలు పెట్టించడంలో కుటుంబాన్ని మాత్రం అన్ని విధాల బాగుచేసిందని పట్టణ ప్రజలు అంటున్నారు

## సంగారెడ్డి జిల్లా టీ వై జె ఎఫ్ అధ్యక్షునిగా కామగల్ల నరేష్ ఎంపిక



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కామగల్ల నరేష్‌ను అధికారికంగా నియమించారు. మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు తనయుడు, టీ వై జె ఎఫ్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు, టీ వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటేష్‌ల చేతుల మీదుగా కామగల నరేష్‌కు జిల్లా అధ్యక్షుని నియామక పత్రం అందజేశారుఈ సందర్భంగా కామగల్ల నరేష్ టీ వై జె ఎఫ్ గుర్తింపు (ఐడీ) కార్డు, వెల్నెస్ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ కార్డును స్వీకరించారు. సంస్థ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్త, సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్‌తో పాటు జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు మరియు ఇతర నాయకులు పాల్గొని కామగల నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## ఉప్పుమడిగే కస్తూర్బా గాంధీ (బాలికల) పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన విద్యార్థుల అభివృద్ధికి విద్య ఎంతో అవసరం

### పాఠశాల తరగతి గదుల తనిఖీ విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ ప్రసాద్

**రాయికల్ మండలం ఆగష్టు,01( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడిగి గ్రామ కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతి క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు.





తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా/ లేదా అనే విషయాన్ని పిల్లలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు.

పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి ఆగష్టు 31 లోగా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డి.ఈ.వో. కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ వై జె ఫ్ ) ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ

**సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ వై జె ఫ్ ) ఛాంబర్స్ కమిటీ చైర్మన్ శ్రీ పి.వి. ప్రభాకర్ రావు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ పి.వి. నరసింహారావు తనయుడిని ఆయన కార్యాలయంలో టీ వై జె ఫ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డా. జితేందర్ రావు తనుగుల, టీ వై జె ఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, టీ వై జె ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటేశం, టీ వై జె ఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా,సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్ పాటు పలువురు టీ వై జె ఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ భేటీలో ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణ, జర్నలిస్టుల సంక్షేమం, యువ జర్నలిస్టుల సమస్యలు, వారి హక్కులు,





మీడియా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, జర్నలిస్టుల అభివృద్ధి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడం, జర్నలిస్టులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.

ఈ సందర్భంగా పి.వి. ప్రభాకర్ రావు విలువైన సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ఫెడరేషన్ భవిష్యత్ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని టి వై జె ఎఫ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేస్తూ తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌ను మరింత శక్తివంతమైన వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతినిధులు స్పష్టం చేశారు

## సీపీఎస్ స్కూల్ ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కల పెరుగుదల.. చిన్నారుల భద్రతపై ఆందోళన







**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

జోగిపేట పట్టణంలోని సీపీఎస్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం చుట్టుపక్కల పిచ్చి మొక్కలు, గడ్డి అధికంగా పెరిగి నిర్లక్ష్యానికి గురైనట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితి వల్ల చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా పాములు, విషపురుగులు సంచరించే ప్రమాదం ఉందని, చిన్నారుల భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు పరిశుభ్రత, భద్రత పరంగా సమస్యలను పెంచే అవకాశం ఉందని పలు ప్రాంతాల్లో కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లను పక్కనబెట్టి గ్రామసభ.. అధికారుల తీరుపై భగ్గుమన్న గ్రామస్తుల ఆగ్రహం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



గ్రామ పంచాయతీ ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముకగా భావించే గ్రామసభ నిర్వహణ తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా, వారి గైర్హాజరీలోనే అధికారులు ఏకపక్షంగా గ్రామసభ నిర్వహించారని ఆరోపిస్తూ గ్రామస్థులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం, గ్రామసభ నిర్వహణకు ముందు గ్రామంలో దండోరా వేయడం, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం అందించడం వంటి చట్టబద్ధమైన ప్రక్రియలను అధికారులు పాటించలేదని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలకు సమావేశం జరుగుతున్న విషయం తెలియకుండానే గ్రామసభ నిర్వహించి ముగించారని తెలిపారు. అంతేకాకుండా, గ్రామసభ నిర్వహణకు అవసరమైన కనీస కోరం కూడా లేకపోయినప్పటికీ, కొద్దిమంది హాజరైన సమావేశాన్ని పూర్తిస్థాయి గ్రామసభగా నమోదు చేసి, రికార్డుల్లో సంతకాలు చేయించి తీర్మానాలు ఆమోదించినట్లు చూపించారని గ్రామస్థులు మండిపడ్డారు. గ్రామంలోని తాగునీరు, డ్రైనేజీ, ఉపాధి హామీ, పారిశుద్ధ్యం వంటి ప్రజా సమస్యలను చర్చించకుండా, కొందరి ప్రయోజనాల కోసమే సమావేశాన్ని నిర్వహించారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులను ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టి గ్రామసభను నిర్వహించడం పంచాయతీరాజ్ చట్టాన్ని అవమానించడమేనని విమర్శించారు. సమావేశం జరుగుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అక్కడికి చేరుకుని అధికారులను నిలదీశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన గ్రామసభను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “గ్రామసభ అనేది ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని గ్రామాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అత్యున్నత వేదిక. అలాంటి గ్రామసభను ప్రజాప్రతినిధులను, గ్రామ ప్రజలను పక్కనబెట్టి నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం“ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎస్‌టిక్యాల శివారులో యువకుడి అనుమానాస్పద మృతి..

### కేసు నమోదు చేసి దర్యాప్తు



**అందోల్ ప్రతినిధి ఆగస్టు1( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

సంగారెడ్డి జిల్లా ఎస్‌టిక్యాల శివారులోని మల్లికార్జునపల్లి రాజు (32), ముని మాణిక్యం గ్రామ నివాసి, అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన కలకలం రేపింది. రాజు మృతదేహం ఎస్‌టిక్యాల శివారులో లభ్యమైంది.

ఈ ఘటనపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజు మృతి ఎలా జరిగింది, దీనికి గల కారణాలు ఏమిటనే కోణంలో అన్ని అంశాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## సేవాభావం, నాయకత్వానికి స్కాటింగ్ ఉద్యమం దిక్సూచి

**ప్రపంచ స్కార్ఫ్ దినోత్సవంలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1 )**సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపుదలకు స్కౌటింగ్ ఉద్యమం అత్యుత్తమ వేదిక అని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. ప్రపంచ స్కార్ఫ్ దినోత్సవం (వరల్డ్ స్కార్ఫ్ డే) సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని అన్నారు. 1907లో లార్డ్ బాడెన్ పోవెల్ ఇంగ్లాండ్‌లోని బ్రౌన్‌సీ ఐలాండ్‌లో స్కౌటింగ్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వరల్డ్ స్కార్ఫ్ డే నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమాజ సేవలో స్కౌట్స్, గైడ్స్ ఎల్లప్పుడూ ముందుండి ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రదానం చేసే రాజ్య పురస్కార్ (గవర్నర్ అవార్డు) సర్టిఫికేట్ కలిగిన వారికి ఎంసెట్ తో పాటు ఉన్నత విద్యా ప్రవేశాల్లో 0.5 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సుధాకర్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి: కలెక్టర్ డా. ఏ.సిరి

**18 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధం**

**తనిఖీలు ముమ్మరం చేసి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి కార్మిక శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్‌కు సంబంధించిన సమావేశాన్ని నిర్వహించిన కలెక్టర్, బాల కార్మికుల నిర్మూలనపై సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో నియమించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాల కార్మిక నిర్మూలనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, అక్షరాస్యత పెంపు కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థతో పాటు వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇళ్లలో, వాణిజ్య సంస్థల్లో, పరిశ్రమల్లో బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమనే విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అన్నారు. బాల కార్మికులు లేదా వెట్టి చాకిరీకి సంబంధించిన సమాచారం అందించేందుకు సంబంధిత శాఖల సంప్రదింపు నంబర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలు మరియు బాల కార్మికులుగా గుర్తించిన చిన్నారులను వెంటనే ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు లేదా అనాథ శరణాలయాల్లో చేర్పించి వారికి విద్య, సంరక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కుష్ఠు వ్యాధి నియంత్రణ అధికారి డా. భాస్కర్ రాజు, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ జుబేదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల బీసీ బాలికల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినులకు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన



**నంద్యాల క్రైం, ఆగష్టు 1, (రిపబ్లిక్ న్యూస్):**కోవెలకుంట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమంత్ నాయక్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని బీసీ బాలికల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడిన అధికారులు, హాస్టల్‌లో వారికి ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యనైనా దాచిపెట్టకుండా హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే తెలియజేయాలని సూచించారు. అనంతరం మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈవ్‌టీజింగ్, సైబర్ స్టాకింగ్, సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ పంచుకోకూడదని వివరించారు. మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అనుమానాస్పద ఏపీకే ఫైళ్లు లేదా లింకులను డౌన్‌లోడ్ చేయకూడదని, అలాంటి లింకులు మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే ప్రమాదం ఉందని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, వాటివల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, దాడుల నివారణ కోసం అమల్లో ఉన్న పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించి, ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన శక్తి బృందాలు, శక్తి యాప్, సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112 అత్యవసర సేవల నంబర్లకు, సైబర్ నేరాలకు సంబంధించి 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే సంప్రదించాలని తెలిపారు. విద్యార్థినులు లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ, చదువుపై పూర్తి దృష్టి సారించాలని, చెడు అలవాట్లు, తప్పుడు స్నేహాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున హాస్టల్ వార్డెన్, శక్తి బృందం సిబ్బంది, పోలీసు సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేస్తున్నాం

**మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకే వెళ్లి పెన్షన్ల పంపిణీ**

**రైతునగర్‌లో పర్యటించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకం ద్వారా ప్రతి నెల మొదటి తేదీ ఉదయం నుంచే అర్హులైన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని రైతునగర్ లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. అనంతరం మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందజేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలోని పేద, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అర్హతను బట్టి రూ.4,000, రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు సామాజిక పెన్షన్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. నేటి పరిస్థితుల్లో ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం పిల్లలు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న నేపథ్యంలో ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు ఈ పెన్షన్ ఆర్థిక భరోసాను కల్పిస్తోందన్నారు. అలాగే పేద కుటుంబాలు నిత్యావసర ఖర్చులు, మందుల కొనుగోలు, వైద్య అవసరాలను తీర్చుకోవడానికి ఈ పెన్షన్ ఎంతో ఉపయోగపడుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతునగర్ గ్రామాన్ని నంద్యాల మున్సిపాలిటీలో విలీనం చేసి 22వ వార్డుగా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు గ్రామంలో డ్రైనేజీ సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని, ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో మురుగునీటి పారుదల సమస్య తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వివరించారని చెప్పారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రైతునగర్‌లో అధిక శాతం కుటుంబాలు వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయని, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీని పారదర్శకంగా, సమయపాలనతో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంచానికే పరిమితమైన వారు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఇబ్బంది పడకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేయాలని సచివాలయ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ శేషన్న డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి సామర్థ్య వృద్ధి కార్యక్రమాలు కీలకం

### - జి ఎస్ డి పి, జీడి డిపి, జీవి ఏ వృద్ధే లక్ష్యంగా జిల్లా స్థాయి కార్యాచరణ

**అంతర్-శాఖల సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలకు వేగం**

**జిల్లా అభివృద్ధి అవకాశాలను పెహ్లే ఇండియా ఫౌండేషన్ బృందానికి వివరించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






**నంద్యాల బ్యూరో, ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా అభివృద్ధికి వ్యవసాయం, పారిశ్రామికం, సేవా రంగాలతో పాటు పర్యాటక రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పెహ్లే ఇండియా ఫౌండేషన్/ప్రాజెక్ట్ బృంద సభ్యులు రహీస్, హవిలా, పలక్, ఆర్యా, కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రాధాన్యత కల్పించేందుకు జిల్లాలో మరిన్ని ప్రోసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో దాదాపు మూడో వంతు విస్తీర్ణం నల్లరేగడి నేలలతో ఉండటంతో రైతులు సంప్రదాయ పంటల సాగుపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. అయితే, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ ఖరీఫ్‌లో మినుములు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో రాగి, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, అంజూర, ఖర్జూరం వంటి అధిక ఆదాయాన్నిచ్చే పంటల సాగును విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని, నాణ్యమైన ఉత్పత్తులతో నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో జిల్లాకు ఉన్న ఖనిజ సంపద పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుకూలంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఖనిజ ఆధారిత అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. సేవా రంగం, పర్యాటక రంగాల్లో కూడా నంద్యాల జిల్లాకు విశేష అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, బనగానపల్లి వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నప్పటికీ, పర్యాటకులకు మరింత మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులు కేవలం దర్శనం ముగించుకొని వెళ్లిపోకుండా జిల్లాలో కొన్ని రోజులు బస చేసే విధంగా "స్లో టూరిజం"ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. అదే విధంగా కృష్ణా నది పరివాహక ప్రాంతం, సహజ వనరులు, ఔషధ మూలికలను వినియోగించుకుని హెల్త్ అండ్ వెల్నెస్ టూరిజంను ప్రోత్సహించడం ద్వారా ఆయుర్వేదం, సిద్ధ, యునానీ వంటి వైద్య విధానాల ఆధారంగా కొత్త అవకాశాలను సృష్టించవచ్చని కలెక్టర్ వివరించారు. జిల్లా సహజ వనరులు, వ్యవసాయ సామర్థ్యం, పారిశ్రామిక అవకాశాలు, పర్యాటక విశిష్టతలను సమన్వయం చేసుకొని సమగ్ర అభివృద్ధి దిశగా కార్యాచరణ చేపడితే నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెహ్లే ఇండియా ఫౌండేషన్/ప్రాజెక్ట్ బృందం సభ్యులు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి కోసం వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. అంతర్-శాఖల సమన్వయం వల్ల పరస్పరం నేర్చుకునే అవకాశం లభించడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు జిల్లాలోని సమస్యలు, అభివృద్ధి అవకాశాలపై సమగ్ర సమాచారాన్ని అందించడం ద్వారా జిల్లా ప్రొఫైలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న గణాంకాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో పాటు గత రెండేళ్లలో చోటుచేసుకున్న మార్పులను విశ్లేషిస్తూ, గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ ( జీవి ఏ), గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్ ( జిడిపి) వృద్ధికి దోహదపడే కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నామని వివరించారు. రాబోయే రెండు రోజుల్లో నియోజకవర్గాల వారీగా ప్రొఫైలింగ్ పూర్తి చేసి, అనంతరం జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులకు జిడిపి,జీవిఏ అంశాలపై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భవన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణతో పరిశుభ్రమైన నగరాల నిర్మాణం

**నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల రీసైక్లింగ్‌కు ప్రాధాన్యం ఆస్కీ సెంటర్ డైరెక్టర్ డా. బి. జనార్ధన్ రెడ్డి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 1)**
పట్టణాల్లో వేగంగా పెరుగుతున్న నిర్మాణ కార్యకలాపాల నేపథ్యంలో భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను (సి & డి వ్యర్థాలు) శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారానే పరిశుభ్రమైన, కాలుష్యరహిత నగరాల నిర్మాణం సాధ్యమవుతుందని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) సెంటర్ డైరెక్టర్, రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి డా. బి. జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కర్నూలు నగరపాలక సంస్థ, ఆస్కీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ"పై ఒకరోజు నాయకత్వ శిక్షణా సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, బిల్డర్లు, ఎల్‌టీపీలు, మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులు, టౌన్ ప్లానింగ్, అమెనిటీస్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2025పై సమగ్ర అవగాహన కల్పించిన డా. జనార్ధన్ రెడ్డి, ఈ నిబంధనల సమర్థ అమలుకు మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ, అకౌంట్స్, ప్రొక్యూర్‌మెంట్ విభాగాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిర్మాణ పనులు, భవనాల కూల్చివేత వల్ల ఉత్పత్తి అయ్యే కాంక్రీట్, ఇటుకలు, ఇసుక, రాళ్లు, ఇనుము వంటి వ్యర్థాలను రోడ్లు, కాల్వలు, చెరువులు, ఖాళీ స్థలాల్లో పారవేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యర్థాలను మూలం వద్దనే వేరు చేసి, శాస్త్రీయంగా సేకరించి, రవాణా చేసి, ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించి రీసైక్లింగ్ చేయడం ద్వారా తిరిగి నిర్మాణ రంగంలో వినియోగించవచ్చని వివరించారు. నిర్మాణ వ్యర్థాల నిర్వహణలో ప్రజలు, కాంట్రాక్టర్లు, బిల్డర్లు, ఇంజినీర్లు, మున్సిపల్ అధికారులు సమాన బాధ్యతతో వ్యవహరించాలని సూచించిన ఆయన, నగరపాలక సంస్థ సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిర్మాణ వ్యర్థాలను విలువైన వనరులుగా మలచడం ద్వారా సహజ వనరుల వినియోగం తగ్గి, సర్క్యులర్ ఎకానమీ బలోపేతం అవుతుందని తెలిపారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ, నగరంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. వ్యర్థాల శాస్త్రీయ సేకరణ, రవాణా, ప్రాసెసింగ్, రీసైక్లింగ్ వ్యవస్థలను బలోపేతం చేసి పరిశుభ్రమైన, పర్యావరణహిత కర్నూలు నగర నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.

ఈ శిక్షణలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2025, సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల సేకరణ, రవాణా, ప్రాసెసింగ్, రీసైక్లింగ్ సాంకేతికతలు, నగర స్థాయి అమలు వ్యూహాలు, ఆర్థిక నిర్వహణ, ఉత్తమ విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలవుతున్న విజయవంతమైన నమూనాలను కూడా వివరించారు.

అనంతరం ఆస్కీ డైరెక్టర్ డా. బి. జనార్ధన్ రెడ్డి నేతృత్వంలోని బృందాన్ని కమిషనర్ చల్లా ఓబులేసు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆస్కీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అంకూర్ పరాషర్, జీహెచ్ఎంసీ రిటైర్డ్ ఎస్ఈ కోటేశ్వరరావు, పాలసీ అండ్ స్ట్రాటజీ నిపుణుడు శ్యాం రాథోడ్, ఎస్ఎస్ఆర్సీ డైరెక్టర్ రఘు బెజవాడ, రెండో పోలీస్ పటాలం అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఏసీపీ నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# ఖరీఫ్2026పై వ్యవసాయ శాఖ కీలక హెచ్చరిక

**అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయొద్దని రైతులకు విజ్ఞప్తి:- వ్యవసాయ అధికారి ఉషారాణి**



**దేవనకొండ, ఆగస్టు1(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలోని కరివేముల గ్రామంలో శనివారం రైతులకు గ్రామసభ నిర్వహించి ఖరీఫ్2026 సాగుపై మండల వ్యవసాయ శాఖ కీలక సూచనలు చేసింది. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉండటంతో, నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మండల పరిధిలోని రైతులు వరి పంట సాగు చేయవద్దని మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి విజ్ఞప్తి చేశారు.అలాగే అధిక నీటి అవసరం ఉండే మిరప, ఉల్లి వంటి పంటలను కూడా ఈ ఖరీఫ్‌లో సాగు చేయకుండా ఉండాలని రైతులకు సూచించారు. ఎల్ నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున, రైతులు పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని తెలిపారు.వాటికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే కొర్రలు, పెసలు, మినుములు, సజ్జలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ పంటలు నీటి కొరత పరిస్థితుల్లో కూడా మెరుగైన దిగుబడులు ఇచ్చే అవకాశముందని వివరించారు.ఈ గ్రామసభలో మండల వ్యవసాయ అధికారి బి. ఉషారాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏ ఈ ఓ ) మల్లికార్జున, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ( వి ఏ ఏ) ఛాయాదేవితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన రాయికల్ విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు



**రాయికల్ మండలం ఆగష్టు01( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో విద్యార్థినీలందరూ ఎంతో చక్కగా సాంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి బోనం అర్పించడం జరిగింది.పోతరాజు వేషధారణ లో విద్యార్థులు చేసిన విన్యాసాలు చూపలరులను ఎంతగానో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా
పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ బోనాలు అనేది తెలంగాణలో ఆషాఢ మాసంలో మహాకాళి (పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ) అమ్మవారికి జరుపుకునే అత్యంత ముఖ్యమైన రాష్ట్ర పండుగ. మహిళలు వంటకం (బోనం) తయారు చేసి తలపై మోసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు, ఈ వేడుకల్లో పోతరాజుల విన్యాసాలు మరియు డప్పు చప్పుళ్ళు ప్రధానంగా ఉంటాయి.బోనం అనగా 'భోజనం' అని అర్థం. అన్నం, పాలు, బెల్లంతో కూడిన నైవేద్య కుండను వేప ఆకులు, పసుపు, కుంకుమతో అలంకరించి మహిళలు తలపై పెట్టుకుంటారు. ఆషాఢ మాసం తొలి వారంలో గోల్కొండ కోటలో ప్రారంభమై, సికింద్రాబాద్ లష్కర్ బోనాలు (ఆగస్టు 2, 2026), మరియు పాతబస్తీ లాల్ దర్వాజా బోనాలు (ఆగస్టు 2 & 9, 2026) అత్యంత వైభవంగా జరుగుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత ,సాయి హర్ష, దీపిక,శివాని, కళ్యాణి,మాలతి,అహల్య,గాయత్రి,గీత రాణి, ప్రవళిక,కావ్య,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డిలో మాదిగ బోనాల కరపత్రం విడుదల చేసిన కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీ రామ్



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆషాడ మాసం సందర్భంగా ఆగష్టు 8న సంగారెడ్డి మాదిగ బోనాలు జయప్రదం చేయాలనీ కంది గ్రామ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ అన్నారు.. శనివారం సంగారెడ్డి ఐబీ లో మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.. ఈ సందర్బంగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు బంగారు కృష్ణ, కసిని శ్రీకాంత్ గౌతమ్ మాట్లాడుతూ
ఆషాడ మాసం సందర్బంగా మాదిగ సమాజం అందరు కలిసి అమ్మ వారికీ పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించాలని సంగారెడ్డి మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నిర్ణయించింది అన్నారు ..బోనాల కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఐ.బి. నుండి అస్తబల్ తోటలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ మరియు నల్ల పోచమ్మ తల్లీ ఆలయం వరకు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మహిళల బోనాలు, డప్పు కళాకారులూ,డీ.జే, జోగినిలు,పోతురాజుల అట, పాటలతో పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నాము అన్నారు. ఆగష్టు 8 న జరిగే బోనాల పండుగ కార్యక్రమంలో మాదిగ ప్రజాప్రతినిధులు, నాయకులు, డాక్టర్స్, అడ్వకేట్స్, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్ట్ లు, మహిళాలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీనివాస్, పోలీస్ రాంచందర్, దామగాళ్ల మురహరి, దిలీప్, మల్లేపల్లి శ్రీకాంత్,గంగేరి అనిల్, డప్పు సాయి రామ్, కొత్తపల్లి బాబులు, సాయి రామ్, విజయ్, ఉదయ్, కొత్తపల్లి అనిల్, సాయి కిరణ్, ఎల్. వేణు గోపాల్, పోతారాజ్ నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# అందోల్ నియోజకవర్గం భారీ నిధులు విడుదల చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు.

**మైనార్టీ నాయకుడు చోటు ఖాన్.**

**ఆందోల్ పతినిధి ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం లో భారీ నిధులు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని మైనార్టీ నాయకుడు చోటు ఖాన్ అన్నారు అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో విద్యాసంస్థలు తెచ్చిన ఘనత మంత్రి దామోదర్ రాజనర్సింహఅని ఆయన తెలియపరిచారు. అందువలనంటేనే దామన్న, దామన్న అంటేనే అందోల్ అని ఆయన అంటున్నారు. 150 పడకల ఆసుపత్రి తెచ్చిన ఘనత మంత్రికి దక్కిందని అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధిలో ముందు సాగుతుందని మైనార్టీ నాయకుడు చోటు ఖాన్ మంత్రి దామోదర్ రాజనర్సిమకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియపరిచారు. నూతనంగా నియోజకవర్గంలో పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం అత్యధిక బడ్జెట్ను రిలీజ్ చేసిన మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మరింకెంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో ముందుంటారని కొనియాడారు




# అంత్యక్రియలకు ఆర్థిక సాయం





**అందోల్ నియోజకవర్గం ఆగస్టు1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**చింతకుంట గ్రామానికి చెందిన. గుండెగల్ల. లచ్చమ్మ రాత్రి చనిపోవడం జరిగింది ఈ సమాచారం తెలుసుకున్న. బంగారుగల్ల. మల్లయ్య రిటర్న్. ఎస్సై . వారి కుమారుడు. రోషన్ కుమార్. వెంటనే ఈ విషయాన్ని గ్రామస్తులను తెలుసుకొని. గుండె గల్ల. ఆర్టీసీ మల్లయ్య. గారికి ఫోన్లో. 5000 రూపాయలు. తన వంతు ఆర్థిక సహాయం. అందజేయడం జరిగింది దళిత సంఘాల ఆధ్వర్యంలో. బి .రోషన్ గారు అందజేసిన ఆర్థిక సాయం. వారి కుటుంబ వారసులు. లచ్చమ్మ వారసులు మనమరాలు శ్యామల మరియు మనుమడు రాజు వీరికి కుల సంఘం ఆధ్వర్యంలో కలసి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న. మరిపల్లీ. యాదగిరి. రంగల్ల. రమేష్ వీరి సమక్షంలో రోషం గారు పంపిన. ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అంతేకాకుండా. ఎలాంటి నిరుపేద కుటుంబాల కైనా. ఇదేవిధంగా. అండగా ఉంటానని. పోలీస్ మల్లయ్య గారి కుమారుడు. రోషన్ కుమార్ తెలియజేయడం జరిగింది..రంగల్ల. రాము. గుడేగల్ల. యాదయ్య ఆరో వార్డు. కు చెందిన పెద్దలు పాల్గొనడం జరిగింది. ఆమె ఆత్మకు శాంతి చేరుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు బంగారి గల్ల రోషన్ కుమార్ తెలియపరిచారు.

# తైక్వాండో విజేతలకు ఘన సత్కారం

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ -అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలి**



**అనంతపురం క్రీడలు, ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**
బెంగళూరులో జరిగిన వీఐఎఫ్ఏ కప్ ఓపెన్ జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన గుత్తి సాయి స్పోర్ట్స్ యూనిట్ క్రీడాకారులను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శనివారం ఘనంగా సన్మానించారు. గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించి జిల్లా ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో నిలబెట్టిన క్రీడాకారులను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అనంతపురం జిల్లాకు గర్వకారణమన్నారు. క్రీడాకారుల కఠోర శ్రమ, క్రమశిక్షణ, పట్టుదల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రం, దేశానికి మరింత పేరు తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులు ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాల విషయంలో తన వంతు పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడాకారులు మాట్లాడుతూ తమ ప్రతిభను గుర్తించి సన్మానించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించి దేశానికి పతకాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# పరారీలో ఉన్న ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్ కోర్టులో హాజరు.

**రైల్వేకోడూరు ఆగస్టు 1 రిపబ్లిక్ న్యూస్.**



పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతూపెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్ల పై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారించినట్లు చిట్వేలి పోలీసులు తెలిపారు, 2024వ సంవత్సరం నుంచి కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్ కేసు నిందితుడిని శనివారం అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచామన్నారు, చిట్వేలి పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం చిట్వేలి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 35/ 2018 కేసు ప్రస్తుతం తిరుపతి అదనపు జిల్లా న్యాయస్థానం కం రెడ్ శాండల్స్ స్మగ్లింగ్ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ఆర్ఎస్ఎస్ సి నంబర్ 40 /2023 ఓల్డ్ ఎస్సీ నెంబర్ 85 /2022 గా విచారణలో ఉంది ఈ కేసులో ఏ వన్ నిందితుడిగా ఉన్న కొండారెడ్డి వినోద్ కుమార్ వయసు 25 సంవత్సరములు, తండ్రి చంద్ర, రైల్వే కోడూరు మండలం వెంకటేశ్వరపురం ఎస్టీ కాలనీకి చెందిన వ్యక్తిగా నిందితుడు 2024వ సంవత్సరం నుంచి కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉండటంతో న్యాయస్థానం 2024 అక్టోబర్ 7న అతనిపై నిందితుడికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది దీంతో ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టిన చిట్వేలి పోలీసులు నిందితుడిని ఆచూకీ కనుగొని అరెస్టు చేయడం జరిగినది అనంతరం అతన్ని తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరిగినది ఈ నేపథ్యంలో విచారణ అనంతరం న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగినది ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ కోర్టు వారెంట్ల అమలులో ఎలాంటి రాజీ ఉండదని కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్న నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, పెండింగ్లో ఉన్న వారెంట్ల అమలుపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నామని చిట్వేలి పోలీసులు తెలియజేశారు పరారీలో ఉన్న నిందితులు తమంతట తాముగా లొంగిపోతే చర్యలు తక్కువగా ఉంటాయని లేనిపక్షంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని దృష్టిలో పెట్టుకొని లొంగిపోతే మంచిదని పోలీసులు తెలియజేశారు

# మోడల్ స్కూల్‌లో భద్రతా వైఫల్యం

**వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి**
**విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**




**అనంతపురం/ఉరవకొండ,**
**ఆగస్టు 01,(రిపబ్లిక్ న్యూస్):**
విడపనకల్లు మోడల్ స్కూల్‌లో ఇద్దరు విద్యార్థినులపై బ్లేడుతో దాడి జరిగిన ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. స్కూల్ ప్రిన్సిపల్, హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పాఠశాల ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించాయి.

**ఆస్పత్రికి తరలించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం**
వైఎస్సార్‌ఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ విడపనకల్లు గ్రామానికి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు సుస్మిత, సోఫియాపై మరో విద్యార్థిని బ్లేడుతో దాడి చేసి గొంతు కోయడానికి ప్రయత్నించిందని తెలిపారు. బ్లేడు పూర్తిగా కోయకపోవడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలతో ప్రమాదం తప్పిందన్నారు.ఇంతటి ఘటన జరిగినప్పటికీ హాస్టల్ వార్డెన్, స్కూల్ ప్రిన్సిపల్ బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం, వారిని ఆస్పత్రికి తరలించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. అనంతరం ఇతరుల ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని ప్రశ్నించగా పొంతన లేని సమాధానం ఇచ్చారని వారు ఆగ్రహించారు.

**విద్యార్థుల భద్రతకు చర్యలు వెంటనే అమలు చేయాలి**
పాఠశాల జాతీయ రహదారికి సమీపంలో ఉన్నప్పటికీ కాంపౌండ్ వాల్ లేకపోవడం, హాస్టల్‌లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, హాస్టల్‌లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని, విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే అమలు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.
ధర్నాలో వైఎస్సార్‌ఎస్‌యూ నాయకులు పురుషోత్తం, తిమ్మరాజు, మహమ్మద్ వాలి తయ్యూఫ్, అజిత్, మాభాష, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం. హరూన్ రషీద్, నాయకులు రాజేష్, ప్రవీణ్, తిరుమలేష్, పవన్‌బాబు, నాని, ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ప్రిన్స్, అన్వర్, శ్యామ్‌కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా లో అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ సెంటర్ లపై సివిల్ సప్లై అధికారుల మెరుపుదాడులు

**-15 డొమెస్టిక్ మరియు 1 కమర్షియల్ సిలిండర్స్ స్వాదినం -జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
నమ్మదగిన సమాచారం మేరకు 01.08.2026 రోజున, మెదక్ జిల్లా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్, రెవిన్యూ సిబ్బంది మరియు పోలీస్ అధికారులతో కలిసి చేగుంట మండలం లోని మక్కరాజుపెట్ గ్రామం లో అక్రమంగా గ్యాస్ రేఫిల్లింగ్ చేస్తున్న మూడు దుఖాణాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో వంజరి రాజు కి చెందినా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రిపేర్ షాప్ లో 7 డొమెస్టిక్ సిలిండర్స్, అగతదివిటి సురేష్ కి చెందినా గంగ లైట్ హౌస్ షాప్ లో 2 డొమెస్టిక్ సిలిండర్స్ మరియు మహేందర్ కి చెందినా లక్ష్మి నరసింహ సీడ్స్ షాప్ లో 6 డొమెస్టిక్ సిలిండర్స్ మరియు 1 కమర్షియల్ సిలిండర్స్ స్వాదినం చేస్కొని జప్తు చేసినారు.




జప్తు చేసిన 15 డొమెస్టిక్ సిలిండర్స్ మరియు 1 కమర్షియల్ సిలిండర్స్ లను చేగుంట లోని దేవి భారత్ గ్యాస్ ఏజెన్సీ కి అప్పగించడం జరిగింది.
ఈ ఘటనకు సంబంధించి పై ముగ్గురిపై అత్యవసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6–ా ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు. అదేవిధంగా, చేగుంట పోలీస్ స్టేషన్‌లో కూడా వారి మీద క్రిమినల్ కేసు నమోదు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి పి. నిత్యానందం మాట్లాడుతూ, మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎవరైనా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ కార్యకలాపాలకు పాల్పడితే మరియు డొమెస్టిక్ సిలిండర్స్ లను కమర్షియల్ కొరకు ఉపయోగించిన వారి మీద కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.